జనవరి - 2025

# హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక

# విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | కె.ఇ. రాజేంద్ర | 02 |
| జప్పుత్వనేహు | కొడవటికంటి | 03 |
| నా చిత్తానుసారుడు | కొడవటికంటి | 05 |
| దేవుడు అన్నీ దయచేస్తాడు | హన్నాకృప డెస్క్ | 07 |
| మనిషికోమాట | కె.ఇ. రాజేంద్ర | 08 |
| మధ్యకాలము | హన్నాకృప డెస్క్ | 9 |
| నా ప్రధానయాజకుడు | సాక్ష్యము | 10 |
| నీ సృష్టికర్త | హన్నాకృప డెస్క్ | 13 |
| క్రొత్తకోణాలు | అద్దంకి జాన్‌వెస్లీ | 14 |
| సమస్తము నీ మేలు కొరకే | డా॥ సుష్మ, నెల్లూరు | 17 |
| ఇంతేగదా దేవుడు అడిగేది | కె.ఇ.రాజేంద్ర | 18 |
| నూతన హృదయము | హన్నాకృప డెస్క్ | 19 |
| జ్ఞానవంతురాలు | స్త్రీల కొరకు | 20 |
| ఆదాము-హవ్వ | చిన్నపిల్లల పేజి | 22 |
| బైబిల్ పదవినోదం-01 | | 24 |



**సంపాదకులు :**

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర**

B.A.,B.L.,



**చందా వివరాలు :**

**సంవత్సర చందా రూ. 350/-**

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-



**చిరునామా :**

ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ నెం. 51 , క్లౌపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

సెల్ : 9440217726



**బ్యాంకు అకౌంటు వివరాలు :**

A/c Name: **K. Emmanial Rajendra**

A/c No.: **10957294340**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890


**HANNA KRUPA**

**Christian Devotional Monthly Magazine**

**సంపుటి : 22 సంచిక : 01**

**ప్రభువగు యెహోవాయే నాకు బలము**

సీరియల్ నంబరు | 

సంపాదకీయం....

# నూతన సృష్టి

*హన్నాకృప పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.*

*'సూర్యుని క్రింద నూతనమైనదేదియు లేదు' అని రాజైన సొలొమోను ప్రసంగి గ్రంథంలో చెప్పాడు. జనవరి 1 నూతన సంవత్సరమని ఎందుకు అనుకోవాలి? ప్రతి సంవత్సరం వచ్చే జనవరి నెల మొదటి దినము క్రొత్తది ఎలా అవుతుంది? పండగ చేసుకోడానికి, తిని, త్రాగి తందనాలాడటానికి ఇది మనుష్యులు వారికోసం ఏర్పాటు చేసుకున్నది కాదా? ఇంగ్లీషు సంవత్సరాదని, తెలుగు సంవత్సరాదని, తమిళ సంవత్సరాదని సంవత్సర ప్రారంభాలు ఒక్కో జాతి మధ్య ఒక్కో విధంగా ఉన్నాయి. భూమి సూర్యుడి చుట్టూ తిరగటం ప్రారంభించిన దగ్గర్నుండి అనగా ఆ స్థలం నుండి బయలుదేరి మరలా అక్కడికి చేరుకున్నప్పడే 365 రోజులు ముగుస్తాయి. అది దేవుడికి మాత్రమే తెలుసు. ఒక గ్రహం ఇంకొక గ్రహం చుట్టూ తిరగటం ముగియగానే మనం పండుగ చేసుకొనేపనైతే ప్రతి నెలా మనం పండగ చేసుకోవాలి. ఎందుకంటే చంద్రుడు భూమి చుట్టూ తిరగటానికి ఒక నెల పడుతుంది కదా! ఇంకా చెప్పాలంటే భూమి తన చుట్టూ తాను తిరుగుతుంది కాబట్టి ప్రతిరోజూ నూతనమైనదే కదా! కాబట్టి మనిషి తన సౌలభ్యం కోసం, తన సంతోషం కోసం సృష్టించుకున్న వాటితో దేవునికి ఏమి సంబంధం ఉండదు. క్రొత్త అనేది చాలా క్రేజీగా ఉంటుంది. క్రొత్తవాటి మీద చాలా మోజు ఉంటుంది. క్రొత్తవిసంపాదించుకున్నప్పడు చాలా సంతోషంగా ఉంటుంది. అయితే క్రొత్త అనేది తాత్కాలికమైనది. రోజులు గడిచేకొద్ది పాతవై పోతుంటాయి. పాతవాటి స్థానంలో క్రొత్తవాటిని మారుస్తారు లేదా శుభ్రపరచి క్రొత్తగా కనబడేలా చేస్తారు. ఈ లోక సంబంధంగా ప్రతిదాంట్లో క్రొత్తదనాన్ని కోరుకునే మనుష్యులు, ఆత్మీయంగా మాత్రం క్రొత్తదనాన్ని కోరుకోవడం లేదు. అదే పాత పాప జీవితంలోనే జీవిస్తున్నారు. నూతన సంవత్సరం ఏదో క్రొత్తగా కనబడాలనుకున్నా మరుసటి రోజు నుండే పాత జీవితంలోకి వెళ్లిపోతారు. గొంగళి పురుగు సీతాకోకచిలుకగా రూపాంతరంచెందిన తర్వాత మరలా ఒక్కసారైనా గొంగళిపురుగుగా మారుతుందా? మనుష్యులు మాత్రం సంవత్సరంలో ఒక్కరోజు మాత్రమే నూతనంగా మారి మరలా పాత జీవితంలోకి వెళ్తారు. పాత జీవితాన్ని వదలిపెట్టకపోతే నూతన జీవితం ఆచరణలోకి ఎలా వస్తుంది? 'మీరు జరిగించిన అక్రమ క్రియలన్నిటిని విడిచి నూతన హృదయమును నూతన బుద్ధిని తెచ్చుకొనుడి' అని యెహెజ్కేలు 18:31లో వ్రాయబడిన ప్రకారం మనమెప్పడైతే మార్పు చెందుతామో అప్పడే మనకు నూతన సంవత్సరం. ఈ లోకానుసారంగా జీవించినంతకాలంమనం ఎప్పటికీ నూతన పరచబడము. 'మీరు ఈ లోకమర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతన మగుటవలన రూపాంతము పొందుడి' (రోమా 12:2), దేవుని దృష్టిలో ప్రతిరోజూ నూతనమైనదే. ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు మాత్రమే నూతన సృష్టి. నూతనమనేది అలాంటి వారికే వర్తిస్తుంది. కాబట్టి లోకానుసారమైన జీవితాన్ని విడిచిపెట్టి నూతన జీవితం జీవించడానికి నేడే నిర్ణయం తీసుకో. 'ఇప్పడే మిక్కిలి అనుకూలమైన సమయం. ఇదే రక్షణ దినము' ఈ నూతన సంవత్సరమున దేవుడు మిమ్మును, మీ కుటుంబమును ఆశీర్వదించును గాక!*

*- కొడవటికంటి ఇమ్మానియేల్ రాజేంద్ర, ఎడిటర్*

**K. Emmanial Rajendra, SBI Main Branch, Ongole**

**A/c No. 10957294340**

సీరియల్

32

# జప్నత్పనేహు

## (యోసేపు జీవిత చరిత్ర)

- కొడవటికంటి

యోసేపు మాట్లాడటం మొదలుపెట్టాడు. "ఫరో కనిన కల ఒక్కటే. దేవుడు తాను చేయబోవుచున్నది ఫరోకు తెలియ చేసెను" ఈ మాట ఫరో వినినప్పుడు ఈ మాట యోసేపు నోటినుండి కాక ఎక్కడో! ఆకాశం నుండి పరవాసి మాట్లాడి నట్లుగా వినబడింది. ఒళ్ళంతా చల్లగా అయిపోయింది. కదలలేనట్లుగా కూర్చున్నాడు. లేచి నిలుచుండబోయాడు కానీ శక్తి లేనట్లుగా అనిపించింది.

"ఆ ఏడు మంచి ఆవులు, ఏడు సంవత్సరాలు." ఔను! ఏడు, ఏడు సంపూర్ణ సంఖ్య అనుకున్నాడు ఫరో. యోసేపు వైపు ఆశగా చూసాడు. "ఆ యేడు మంచి వెన్నులు ఏడు సంవత్సరములు. కల ఒక్కటే. వాటి తరువాత చిక్కిపోయి వికారమై పైకి వచ్చిన ఏడు ఆవులు, ఏడు సంవత్సరములు. తూర్పుగాలి చేత చెడిపోయిన ఏడు పీలవెన్నులు, కరువు గల ఏడు సంవత్సరములు.

ఒక్కసారిగా భూమి కదలినట్లుగా, సభ అంతా లేచి నిలుచున్నారు. ఫరోను రాత్రంతా కలవరపరచింది, ఉదయం నుండి ఐగుప్తు జ్ఞానులను, శకునగాండ్రను, విద్వాంసులను అయోమయపరచి, దుఃఖపరచిన మర్మం వీడిపోయింది. సభ అంతా ఆశ్చర్యం. ఫరో గబగబా సింహాసనం నుండి క్రిందకు దిగి వచ్చాడు. యోసేపును కౌగిలించుకొన్నంత దగ్గరకు వచ్చాడు. 'యోసేపు ఇప్పుడు ఇక్కడ లేకపోతే, ఈపాటికి తనకు ఈ కల తెచ్చిన కలవరం, తనను నశింపజేసేదా?'

అందరూ ఒక్కసారి నిండుగా గాలిపీల్చి, ఒక్కసారి వదిలారు. అందరూ ఒక్కసారే వచ్చి, యోసేపును కౌగిలించు కోవాలన్న ఆతృతతో ఉన్నారు. మరలా సభికులందరు మామూలు స్థితికి వచ్చే వరకు యోసేపు మౌనంగా ఉన్నాడు.

"నేను ఫరోతో చెప్పు మాట ఇదే" అని బలమైన, అధికార యుక్తమైన గొంతు వినబడగానే మరలా సభ అంతా నిశ్శబ్దమై పోయింది. ఫరో, అధ్యాపకుని ముందు నిలబడిన విద్యార్థివలె నిలుచుని ఉన్నాడు. చిత్తం సెలవీయండి అన్నట్లుగా యోసేపు వైపు గౌరవభావంతో చూసాడు.

"దేవుడు తాను చేయబోవుచున్నది ఫరోకు చూపించెను" యోసేపు ఇప్పుడు చెరసాలలోని ఖైదీలతో మాట్లాడినంత కులాసాగా మాట్లాడటం మొదలుపెట్టాడు. ఆలోచిస్తూ, అటు ఇటు నడుస్తూ, ఆగి "ఇదిగో ఐగుప్తు దేశమంతటను బహు సమృద్ధిగా పంట పండు ఏడు సంవత్సరములు వచ్చు చున్నవి. మరియు కరువుగల యేడు సంవత్సరములు వాటి తరువాత వచ్చును. అప్పుడు ఐగుప్తు దేశమందు ఆ పంట సమృద్ధి యావత్తును మరువబడును. ఆ కరవు దేశమును పాడుచేయును. దాని తరువాత కలుగు కరవుచేత దేశమందు ఆ పంట సమృద్ధి తెలియబడకపోవును. ఆ కరవు మిక్కిలి భారముగా నుండును" అని ఆగి సభలో చూసాడు. అరె! 'అక్షాపు'. అక్షాపు ఇక్కడ వున్నాడేమి? ఐగుప్తు విద్వాంసుల మధ్య, ఫరో పిలిపించిన ఐగుప్తు విద్వాంసులలో అక్షాపు ఒకడన్నమాట.

యోసేపు అక్షాపును చూసినప్పుడు, అక్షాపు ఆనందంతో యోసేపు వైపు చూసాడు. యోసేపు అక్షాపును చూస్తూ, "ఈ కార్యము దేవుని వలన నిర్ణయింపబడి ఉన్నది" అని రాజువైపు చూచి, "ఇది దేవుడు శీఘ్రముగా జరిగించును. అందుచేతనే ఆ కల ఫరోకు రెట్టింపబడెను" అని అన్నప్పుడు ఫరో సమ్మతంగా తల ఆడించాడు. ఫరో పానదాయకుడు పానపాత్రను తీసుకొని వినయంగా రాజు దగ్గరకు వచ్చాడు. ఫరో యోసేపు వైపు చూపించాడు. పానదాయకుడు సంతోషంగా యోసేపు వైపు కదిలి పానపాత్రను వినయంగా యోసేపుకు అందించాడు. యోసేపు ఫరో వైపు కృతజ్ఞతతో చూచి, కొంచెం తీసుకొనిన తర్వాత పానదాయకుడు తన స్థానమునకు వెళ్ళిపోయాడు. ఎవరూ మాట్లాడటం లేదు.

"కాబట్టి ఫరో వివేక జ్ఞానములుగల ఒక మనుష్యుని

చూచుకొని, ఐగుప్తు దేశం మీద అతనిని నియమింపవలెను. ఫరో అట్లు చేసి ఈ దేశముపైన అధిపతులను నియమించి సమృద్ధిగా పంట పండు ఏడు సంవత్సరాలలో ఐగుప్తు దేశ మంతటను అయిదవ భాగము తీసుకొనవలెను. రాబోవు ఈ మంచి సంవత్సరాలలో దొరుకు ఆహారమంతయు సమకూర్చి, ఆ ధాన్యము ఫరో చేతికప్పగించి, ఆయా పట్టణములలో ఆహారమునకై భద్రము చేయవలెను. కరువు చేత ఈ దేశము నశించిపోకుండ ఆ ఆహారము ఐగుప్తు దేశములో రాబోవు కరవు సంవత్సరాలు ఏడింటికి ఈ దేశమందు సంగ్రహముగా నుండును" అని చెప్పి కూర్చున్నాడు.

అలసిపోయినవానివలె, దైవవర్తమానము అందించిన దూతవలె ఉన్నాడు యోసేపు. ఫరో ఆలోచిస్తున్నాడు. ఎంతో దీర్ఘమైన ఆలోచన. ఫరో మనస్సు ఐగుప్తు దేశమంతటా తిరిగి వచ్చింది. ఇప్పుడు ఫరో ప్రక్కన నిలువగలిగిన ఒకే ఒక వ్యక్తి ఓను యాజకుడు పోతీఫెర. ఎంత కాలమైనది? ఆసెనతు గుర్తుకు వచ్చింది. యోసేపు సభవైపు చూసాడు. సభా ప్రాంగణం చుట్టు, పైన అంతస్థులో పరదాల వెనుక ఉన్న రాజమాత, రాకుమార్తెలు, రాజవంశపు స్త్రీలు, ఎందరో స్త్రీలు ఇటు చూస్తున్నారు. యోసేపుకు ఇంతవరకు పైన ఉన్న స్త్రీలు చూస్తున్న సంగతి తెలియదు. తన యజమాను రాలు కూడా వీరిలో ఉన్నదేమో! అనుకున్నాడు. అట్లయితే ఆసెనతు కూడా ఉండి ఉంటుంది అనుకున్నాడు. తల వంచుకొని ఆలోచిస్తున్నాడు.

చిన్నతనంలో కలలు కన్నాడు. తర్వాత చెరసాలలో కలల భావం చెప్పాడు. తనకు ఏమి లాభం వచ్చింది. ఈసారి తనకు చెరసాల విముక్తి లభించవచ్చును. తప్పక లభిస్తుంది. ఫరోకు తన మీద ఎంత అభిమానం లేకపోతే, పానదాయ కుల అధిపతితో తనకు పానీయం ఇప్పించాడు. తనకు ఫరో ఏమి బహుమానం ఇవ్వక పోయినా పర్వాలేదు. అసలు బహుమానం ఎందుకు? ఇప్పుడు ఐగుప్తుకు రాబోయే ప్రమాదం నుండి తప్పించుకోవటానికి రాజు ఆలోచిస్తూ తనని మరిచిపోవచ్చును. ముందు తొందరగా తనకు విముక్తి మంజూరు చేసి వారి మాటల్లో, వారి పనుల్లో ఉండ వలసింది. రాజులకు ఎంత తొందరగా దయ కలుగుతుందో, అంత తొందరగా మరచిపోతారు. యోసేపు అవిశ్రాంతిగా కదిలాడు. ఇక ఫరో యొద్ద నుండి సెలవు తీసుకొని బయటకు వెళ్ళిపోతే, తన పని అయిపోతుంది. ఇక వెళ్ళిపోవచ్చును! తర్వాత తను ఫరోకు విన్నపం పంపించ వచ్చును. అక్షాపు ఉన్నాడు కదా! తన తరుపున మాట్లాడ గలడు అనుకుంటూ, లేచి నిలుచున్నాడు. రాజు యోసేపు వైపు చూస్తూ, యాజకునితో మాట్లాడుతున్నాడు. తన గురించేనా? తొందరగా ఇక్కడ నుండి వెళ్ళిపోతే బాగుండును అనుకున్నాడు. యోసేపు నిలుచుంటే ఫరో కూడా నిలు చున్నాడు. మెట్లు దిగి యోసేపు దగ్గరకు వచ్చాడు. యోసేపును దగ్గరగా చేర్చుకున్నాడు. యోసేపు ఫరో యొక్క సోదరునివలె కనిపించాడు. తన కుడి పార్శ్వమున నిలబడి ఉన్న మంత్రి, ముఖ్యమైన అధిపతుల వైపు చూస్తూ, "ఇతనివలె దేవుని ఆత్మగల మనుష్యుని కనుగొనగలమా?" అని అడిగాడు.

మంత్రి కొంచెం ముందుకు వచ్చి వంగి రాజును అభినందించి, 'లేదు' అన్నట్లు చూశాడు. **(సశేషం)**


**ఫోన్‌పే ద్వారా లేదా గూగుల్ పే ద్వారా**
**చందా పంపించాలంటే**
**ఈ క్రింది క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి**

Scan & Pay Using PhonePe App

Emmanial Rajendra

సీరియల్



# నా చిత్తానుసారుడు

(దావీదు జీవిత చరిత్ర)

- కొడవటికంటి

అబీషై ఒక్కసారి సౌలును చూసి కోపంతో ఊగి పోయాడు. దావీదును చూసి నీళ్ళబుడ్డి తీసికున్నాడు. ఇద్దరూ కలసి వచ్చిన దారినే వెళ్ళి కొండకొన మీద నిలుచున్నారు.

దావీదు రెండు చేతులు బూరవలె పెట్టి పెద్దగా "అబ్నేరూ నీవు మాటలాడవా?" అని కేక వేశాడు.

ఇద్దరికి చాలాదూరం ఉన్నందున అబ్నేరు గబుక్కున తుళ్ళిపడి లేచి కేకవేసి "రాజును నిద్రలేపుటకు నీవెవడవు?" అన్నాడు అబ్నేరు.

"నీవు మగవాడవు కావా?" అని దావీదు అరిచాడు. మరలా "ఇశ్రాయేలీయులలో నీవంటి వాడెవడు? నీకు యజమానుడగు రాజును సంహరించుటకు జనులలో ఒకడు చేరువకు వచ్చెనే" అన్నాడు దావీదు.

సౌలు రాజుకు మెలకువ వచ్చింది. లేచి కూర్చుని కొండకొన వైపు చూచాడు. ఎవరో నిలబడి ఉన్నట్లుగా గ్రహించాడు.

"నీ ప్రవర్తన అనుకూలముకాదు. నీవు శిక్షకు పాత్రుడవే. యెహోవాచేత అభిషేకము పొందిన నీ ఏలిన వానికి నీవు రక్షణగా నుండలేదు" అనినప్పుడు సౌలు దావీదును గుర్తు పట్టి లేచి నిలుచున్నాడు.

"యెహోవా జీవము తోడు నీవు మరణ శిక్షకు పాత్రుడవు" అని కొంచెం ఆగి "రాజు యొక్క యీటె ఎక్కడ నున్నదో చూడుము. నీళ్ళబుడ్డి ఎక్కడనున్నదో చూడుము" అన్నాడు దావీదు.

అబ్నేరు వాటి కోసం చూస్తే అవి లేవు.

"దావీదా! నాయనా! ఇది నీ స్వరమేగా" అన్నాడు రాజు వణుకుతున్న గొంతుతో.

"నా యేలినవాడా, నా రాజా, నా స్వరమే. నా యేలినవాడు తన దాసుని ఈలాగు ఎందుకు తరుము చున్నాడు? నేనేమి చేసితిని? నా వలన ఏ కీడు నీకు సంభవించును?" అని కొంచెము ఆగి

"రాజా, నా యేలినవాడా! నీ దాసుని మాటలు వినుము. నా మీద పడవలెనని యెహోవా నిన్ను ప్రేరేపించిన యెడల నైవేద్యము చేసి ఆయనను శాంతిపరచవచ్చును. అయితే నరులెవరైనను నిన్ను ప్రేరేపించిన యెడల వారు యెహోవా దృష్టికి శాపగ్రస్తు లగుదురు. వారు నీవు దేశమును విడిచి అన్యదేవతలను పూజించుముని నాతో చెప్పి యెహోవా స్వాస్థ్యమునకు హత్తుకొనకుండ నన్ను వెలివేయుచున్నారు. నా దేశమునకు దూరముగాను యెహోవా సన్నిధికి ఎడముగాను నేను మరణము నొందకపోవుదును గాక. ఒకడు పర్వతము మీద కౌజుపిట్టను తరిమినట్లు, ఇశ్రాయేలు రాజువైన నీవు మిన్నల్లిని వెదకుటకై బయలుదేరి వచ్చితివి" అన్నాడు దావీదు. అప్పుడు సౌలు "నేను పాపము చేసితిని. ఈ దినమున నా ప్రాణము నీ దృష్టికి ప్రియముగా నుండిన దానినిబట్టి నేనిక నీకు కీడు చేయను" అని ఏడ్వటం మొదలు పెట్టాడు. దావీదు చూస్తూ వున్నాడు. అబ్నేరు ఏమి మాట్లాడలేదు. సౌలు సైన్యమంతా లేచి నిలుచున్నారు. అబీషై చిన్నగా నవ్వాడు.

"దావీదా, నాయనా, నా యొద్దకు తిరిగి రమ్ము. వెర్రివాడనై నేను బహు తప్పు చేసితిని" అని ఏడుస్తూనే ఉన్నాడు సౌలు.

"రాజా, యిదిగో నీ యీటె" అని యీటెను పైకెత్తి చూపించి "నా యొద్ద నున్నది, పనివారిలో ఒకడు వచ్చిదాని తీసికొనవచ్చును. యెహోవా ఈ దినము నిన్ను నా కప్పగించిననూ, నేను యెహోవా వలన ఆశీర్వాదమునొందిన వానిని చంపనొల్లక పోయినందున ఆయన నా నీతిని నా విశ్వాస్యతను చూచి నాకు ప్రతిఫలము దయ చేయును. చిత్తగించుము, ఈ దినము నీ ప్రాణము నా దృష్టికి ఘనమైనందున యెహోవా నా ప్రాణమును తన దృష్టికి ఘనముగా ఎంచి బాధలన్నిటిలో నుండి నన్ను రక్షించును గాక!" అన్నాడు దావీదు.

అందుకు సౌలు, "దావీదా, నాయనా, నీవు ఆశీర్వాదము నొందుదువు గాక! నీవు ఘనకార్యములకు

పూనుకొని విజయము నొందుదువు గాక!" అంటుంటే దావీదు ఆ యీటెను నీళ్ళబుడ్డి అక్కడ వుంచి అటు ప్రక్కగా కొండదిగి అహీమెలెకును ఇతరులు ఉన్న గుహవైపు అబీషైతో కలసి నడిచాడు.

దావీదు తన వారిని చేరేటప్పటికి తన సహచరు లందరూ సిద్ధపడి యున్నారు. తన అన్నలు, తన మేనల్లుడు అబీషై, యోవాబు, ఆశాహేలు, యాషాబానుతో కలసి సమావేశం ఏర్పాటు చేశారు. అందరూ గాతు రాజు ఆకీషు వద్దకు చేరటం మంచిది అని నిర్ణయించారు. అయితే ముందుగా యాషాబానును, యోవాబును ఆకీషు రాజు దగ్గరికి వెళ్ళి ఆయన అనుమతి పొంది రావటం మంచిదని మరునాడు వారిని గాతు పంపించాడు.

వారు సాయంకాలనికి తిరిగి వచ్చారు. ఆరు సంవత్స రాల క్రితం దావీదుకు మతి తప్పి మరలా స్వస్థత పొంది నందుకు ఇశ్రాయేలు రాజు సౌలుతో విరోధించి నందుకు ఇప్పుడు ఆరువందలమంది యోధులకు అధిపతియై నందుకు ఆకీషు దావీదును అభినందించి గాతునకు ఆహ్వానించినట్లు చెప్పారు.

మరునాడు గుఱ్ఱముల మీద గాడిదల మీద అబీగ యీలు కర్మెలు నుండి తెచ్చిన బండ్ల మీద సామానును, నడువలేని స్త్రీలను, పిల్లలను ఎక్కించి ఇరవైఏడు మైళ్ళు నడచి మూడవరోజున గాతు చేరారు.

గాతు పట్టణం గొప్ప ప్రాకారం గలది. అక్కడి మనుష్యులు ఎత్తైనవారు. అక్కడ అనాకీయులనే రాక్షస జాతివారు వుండేవారట. దావీదు చంపిన గొల్యాతుది ఈ స్థలమే. గట్టి తలుపులు కలిగిన గవిని కలదు. తన ప్రజలందరిని గవిని బయట విడిది చేయించి దావీదు తన ముఖ్య అనుచరులలో ఆకీషు దర్శనమునకు వెళ్ళాడు.

ఒక రాజు మరియొక రాజును స్వీకరించినట్లుగా ఆకీషు దావీదును ఆహ్వానించాడు. దావీదును మరికొందరు ముఖ్య సిబ్బందిని రాజనగరులోనే కాపురముండ మన్నాడు. మిగిలిన వారిని పట్టణంలో నివసించమన్నాడు. మొదట పదిరోజులకు కావలసిన గ్రాసము వారికి ఏర్పాటు చేసాడు.

దావీదుకు విశ్రాంతి దొరికినట్లుగా అనిపించింది. అయితే ఈ విశ్రాంతి ఎంత కాలం. ఆరువందలమంది యోధులను ఒక్క త్రాటిమీద నడిపించటం అనేది వారి కుటుంబాల క్షేమం మీద ఆధారపడియుండగా అన్యదేశంలో ఆచార వ్యవహారాలు భిన్నంగా వుండి, అడుగడుగునా విగ్రహారాధనతో నిండిన దేశంలో నెమ్మది కలిగి జీవించటం అసాధ్యం గాతు నుండి వెళ్ళి ఏదైనా ఒక ప్రదేశంలో స్వతంత్రంగా జీవనోపాధి సంపాదించుకోగలిగితేనే భవిష్యత్తు బాగుంటుంది అనుకున్నాడు దావీదు.

అబీషై తన ముఖ్య అనుచరుడు. ఇప్పుడిప్పుడే అతని తమ్ముడు తనతో కొంచెం చనువుగా ఉండగలుగుతున్నాడు. అసలు తన అనుచరులందరి కంటె తాను అధికుడని ఎన్నడూ అనుకోలేదు. వారే తన దగ్గరకు రారు.

అహీనోయములోగాని, అబీగయీలులోగాని ఏ విధమైన అహంభావం కాని, ఇతరుల మీద వారు అధికులమనే భావన కాని తాను గమనించలేదు.

కర్మెలులోనున్న ఆస్తి యావత్తు తండ్రిలాంటి హనాను ఆధీనంలో వృద్ధి చెందుతుంది. తనకంటూ ఏదైనా ఉన్నది అంటే అది కర్మెలు. అహీనోయము కష్టపడి పని చేయటమే గాని, ఆలోచనలు ఎరుగదు. అబీగయీలు ఆలోచించి నంతగా కష్టపడలేదు. **(సశేషం)**

## గమనిక

క్రైస్తవ కథలు, సాక్ష్యాలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తి గలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. క్రైస్తవ కథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.

## సాక్ష్యాలకు ఆహ్వానము

మీ జీవితాలలో దేవుడు చేసిన మేలులను ఇతరులకు తెలియపరచుట ద్వారా దేవుని నామానికి మహిమ కలగడమే కాక వినినవారు విశ్వాసంలో బలపడుటకు మీ సాక్ష్యం ఉపయోగపడవచ్చు. కావున మీ అమూల్యమైన సాక్ష్యాలు మాతో పంచుకొనిన యెడలవాటిని సంతోషంగా పత్రికా ముఖంగా ప్రచురించుటకు మేము సిద్ధంగా ఉన్నాము. దేవుని నామ ప్రకటనలో మాతో పాటు మీరు పాలి భాగస్తులు కావాలని ఆశిస్తున్నాము.

# దేవుడు అన్నీ దయచేస్తాడు

ఈ లోకంలో మనం ఎన్నో సంపాదించుకుంటాము. ఈ భూమి మీద తాత్కాలికమైన మన జీవితాన్ని నడిపించు కోడానికి నిత్యము సంపాదిస్తూనే ఉంటాము. మన తెలివితేటలతో తన అవసరాలు తీర్చుకోడానికి అంటే తిండి, బట్ట, ఇల్లు, ఆస్తులు, స్థలాలు, పొలాలు, బంగారం ఇంకా మన అవసరాలకు మించి సంపాదించుకోడానికే మన జీవితం మొత్తం సరిపోతుంది. తనను సృష్టించిన దేవున్ని గురించి పట్టించుకోలేనంత బిజీగా సంపాదించుకోవడంతోనే మన జీవితకాలం ముగిసిపోతుంది. దేవుని ప్రేమ ఎంత గొప్పదంటే మనిషిని సృజించడానికి ముందే మనిషికి ఏమి అవసరమో అన్నీ సృష్టించాడు. మనిషిని సృజించిన తర్వాత ఇంకేమి సృష్టించలేదు. తాను సృజించబోయే మనిషికి ఏ లోటు రాకూడదని, నాకు అది లేదు, ఇది లేదు అని ఆలోచించకూడదని మనిషికి అవసరమైనవన్నీ సష్టించాడు. తర్వాతనే తాను చేసిన పని అంతటి నుండి విశ్రమించాడు. ఈ సృష్టి మొత్తాన్ని కేవలం మనుష్యుల కోసమే సృష్టించిన దేవునికి మన అవసరాలేంటో తెలియదా? 'ఇవన్నీ మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును' (మత్తయి 6:32) అని బైబిలు చెప్తున్నా కూడా నమ్మలేకపోవడం ఎవరి తప్పు. మీకేమి కావాలో పరలోకపు తండ్రికి తెలుసు, మొదట మీరు ఆయన రాజ్యమును, నీతిని వెదకండి, అప్పుడు మీ అవసరాలన్నీ దేవుడే తీరుస్తాడని యేసుప్రభువు చెప్పినా, దేవుని రాజ్యాన్ని, నీతిని వెదకడానికి తీరిక లేనంతగా ఈ లోకాను సారమైన జీవితం జీవిస్తున్నారు కాబట్టే దేవుని నుండి మనం ఎలాంటి మేలు పొందలేకపోతున్నారు. తినడానికి ఏదెను తోటలో ఎన్నో రకాల పండ్లు ఉన్నా కూడా దేవుడు తినవద్దని చెప్పిన పండు ఆదాము హవ్వలు తిన్నారు. ఎందుకంటే సాతాను ప్రలోభాలకు లొంగి దేవుడు వారికిచ్చిన తెలివితేటలు కాకుండా, ఇంకా తెలివితేటలు సంపాదించడానికి, దేవుడు వారికిచ్చిన శాంతి సమాధానాలు కాదని దేవదూతల్లా వెలిగిపోవడానికి, దేవుడు వారికి సరిపోయినంత కంటే ఎక్కువగా తినడానికి ఇచ్చినా, దేవుని ఆజ్ఞని కాదని దేవుడు తినవద్దని చెప్పినది తిన్నారు. ఫలితంగా దేవునికి దూరమయ్యి కష్టాలు కొని తెచ్చుకున్నారు. వారు దేవుడిచ్చిన దానితో తృప్తి అత్యాశకు పోయి కష్టాల పాలయ్యారు. మనం కూడా మాట వినక, ఆయనను నమ్మక కష్టాలు కొని తెచ్చుకుంటున్నాం. ప్రతి మనిషి బాధ్యత దేవుడు తీసుకుంటాడు. వారి అవసరాలన్నీ దేవుడు తీరుస్తాడు. ప్రతి మనిషి నిద్రలేవడానికి ముందే ఆ మనిషికి అవసరమైవన్నీ దేవుడు సిద్ధం చేసి వుంచుతాడు. అయితే మనిషి అది గ్రహించకుండా, దేవుడంటే నమ్మకం లేక తన తెలివితేటలతో సంపాదించుకోవడానికే ప్రాధాన్యత నిస్తాడు. అందుకే దేవుడిచ్చే దానిని కోల్పోతాడు. *'దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును' (ఫిలిప్పీ. 4:19)* అన్న వాక్యమును నమ్మకపోవడమే మనుష్యుల కష్టాలకు కారణం. ఈ సృష్టిని, అందులోని సర్వసంపదలను సృష్టించిన దేవుడు మనుష్యుల అవసరాలు తీర్చలేడా? మనుష్యులకు వారికున్న ఆర్థికపరమైన, కుటుంబపరమైన, వ్యక్తిగతమైన సమస్య లన్నిటిని దేవుడు గోటితో తీసేసేలోపే మనిషి తన తొందర పాటుతో గొడ్డలి ఉపయోగించి తీయటానికి సిద్ధమవుతాడు. కాబట్టి మొదట ఆయన రాజ్యమును నీతిని వెదకితే దేవుడు మనకు కావలసినవన్నీ దయచేసి, మన సమస్యలను తొలగించి నెమ్మదిగల జీవితాన్ని అనుగ్రహిస్తాడు.

ప్రియ చదువరీ, 2025 నూతన సంవత్సరములోనికి అడుగుపెట్టిన నీవు దేవున్ని వెదకి, ఆయనను సంపాదించు కోగలిగితే, ఆయన నీకు నెమ్మదిని, సంతోషాన్ని దయచేసి, నీవు జీవించినంత కాలము నిన్ను, నీ కుటుంబాన్ని కాచి కాపాడి, పోషిస్తాడు. 'నమ్ముట నీ వలననైతే నమ్మువానికి సమస్తము సాధ్యమే'. ఈ వాక్యమును నీవు నమ్మినట్లయితే దేవుని మీద ఆధారపడటానికి నిర్ణయం తీసుకో.



# ‘మనిషికో మాట’



మనిషికో మాట అనగానే గొడ్డుకో దెబ్బ అని తడుముకోకుండా చెప్పేస్తారు కదా! కాని ఆ సామెత అబద్ధం. గొడ్డుకో మాట మనిషికో దెబ్బ అనేది కరెక్ట్. ఎందుకంటే ఏ పెంపుడు జంతువైనా సరే, యజమాని ఒక్కసారి చెప్తే మాట వింటుంది. కానీ, కన్నబిడ్డలైనా సరే, వందసార్లు చెప్పినా మాట వినరు. మరి మనిషికో మాట అనేది అబద్దమే కదా! మాట వినక పోవడమన్నది ఏదెను తోటలో నుండే ప్రారంభమయ్యింది. దేవుడు చెప్పిన మాట ఆదాము, హవ్వలు వినలేదు. మాట వినకపోవడం వలన వచ్చిన ఫలితాన్ని వాళ్ళు అనుభవించారు. దేవుడిచ్చిన సుఖవంతమైన జీవితాన్ని వదులుకొని అష్టకష్టాలు పడాల్సిన దుస్థితి రావడానికి మాట వినకపోవడమే కారణమయ్యింది. సౌలు దేవుని మాట వినకపోవడం వలన రాజ్యాన్ని కోల్పోవాల్సి వచ్చింది. ఇప్పుడు మనం అనుభవించే కష్టాలకి బాధలకి కూడా దేవుని మాట వినకపోవడమే కారణం. మనుష్యులు ఎన్ని కష్టాలు అనుభవించడానికైనా, చావడానికైనా సిద్ధపడుతున్నారు గానీ, దేవునికి మాట వినడానికి, ఆయనకు లోబడి ఉండటానికి ఏ మాత్రం ఇష్టపడటం లేదు. ‘దేవున్ని’ ఎంచుకోవడం వలన ఇప్పుడు మనం అనుభవిస్తున్న సుఖాలన్నిటికీ దూరమై, సన్యాసుల్లాగా బ్రతకాల్సి వస్తుందేమో అన్న అపోహ మనుష్యులకి ఉన్నందు వలన దేవుని వైపు మొగ్గు చూపడం లేదు. అది నిజంగా కేవలం అపోహ మాత్రమే. ఇప్పుడు మనం ఏవైతే సుఖాలు అనుభవిస్తున్నామో అవన్నీ దేవుని సృష్టిలోనివే. అవన్నీ మనం దేవుని ద్వారా కాకుండా మన స్వశక్తి ద్వారా, అంటే ధనము ద్వారా సంపాదించుకోవాలనుకుంటాము. అందుకే దేవునికి వ్యతిరేకమైన పద్ధతిలో సమస్తము సమకూర్చుకుంటాము. దేవుని మాట విని, దేవునికి లోబడి ఉండటం ద్వారా దేవుడు దయచేసే వాటి వలన మనకి ఎలాంటి సమస్య ఉండదు. మనం దేవుని సంరక్షణలో ఉన్నప్పుడు దేవుడు మనకి, మనకు కలిగిన సమస్తమునకు ఒక కంచె వేస్తాడు. ‘నీవు అతనికిని అతని యింటివారికిని అతనికి కలిగిన సమస్తమునకును చుట్టు కంచె వేసితివి గదా?’ (యోబు 1:10) అని సాతాను యోబు గురించి చెప్పింది. ఎందుకంటే యోబు దేవుని మాట విని, ఆయనకు లోబడి ఉండి, ఆయనయందు భయభక్తులు కలిగి, ఆయన సంరక్షణలో ఉండటం వలన దేవుడు ఆయనకు కంచె వేశాడు. యోబుకు వచ్చిన కష్టాలన్నీ దేవుడు అనుమతిస్తే వచ్చినవే. యోబు చాలా ఆస్తిపరుడు, సర్వసమృద్ధి కలిగినవాడు. దేవుడు యోబుని శోధించిన తర్వాత ఆయన ఆస్తిని రెట్టింపు చేశాడు. దేవుని సంరక్షణలో ఉన్న యోబు గొప్పతనం, విశ్వాసం, లోకమంతా తెలుసుకోవాలని దేవుడు తాత్కాలికంగా సాతానుకి అప్పగించాడు. మనకి వచ్చే కష్టాలని యోబు కష్టాలతో పోల్చుకోకూడదు. ఎందుకంటే మనం దేవుని సంరక్షణలో లేకుండా, దేవుని మాట వినకుండా మనకు నచ్చినట్లుగా ఉండటం వలన మనకు మనమే దేవుని కంచెలో నుండి బయటకు రావడంవల్ల సాతాను చేతికి మనల్ని మనమే అప్పగించుకుంటున్నాము. మన పెంపుడు జంతువులకి కేవలం తిండి పెడితేనే మనపట్ల విశ్వాసం చూపించి మన మాట వింటాయి కదా. మరి ఈ సృష్టి మొత్తాన్ని మనకోసం చేసిన దేవునిపట్ల మనం విశ్వాసం చూపించక, మాట వినక పోవడం వల్లనే మనకి దెబ్బ మీద దెబ్బ పడుతుంది. ఈ దెబ్బలకి అలవాటు పడాలా, దేవుని మాట వినాలా అన్నది నిర్ణయించుకోవాల్సింది మనమే.


ఫోన్‌పే లేదా గూగుల్ పే ద్వారా పత్రిక చందా పంపవలసిన ఫోన్ నంబరు

**9 4 4 0 2 1 7 7 2 6**

# మధ్యకాలము

కాని ఈ కూడిక జరుగకముందే ఈ సమాచారము యోనాతానుకు తెలియబడెను. అందువలన రహస్యాలోచన చేయుచున్న ముఖ్యమ్మెన 50 మందిని పట్టుకొని చంపెను. బక్కిదెస్ ఎప్పుడైతే తన పెద్ద సైన్యముతో వచ్చాడో యోనాతాను అతని సహోదరుడు సీమోను అతనికి కష్టము కల్గించి అతని సైన్యమునకు నిరాశ కల్గించెను. గనుక బక్కిదెస్ ఈ యుద్ధంలో విసుగు చెందెను. మరియు ఈ మరణకరమగు సాహస యాత్రకు ఆహ్వానించిన వారు చివరకు మక్కబీయులతో సమాధానపడి బంధీలుగా ఉన్న అతని సైన్యమును తిరిగి ఇచ్చివేసి ఇంకెన్నడు యూదులను బాధ పెట్టుము అని ప్రమాణము చేసిరి.

యోనాతాను బక్కిదెస్ నుండి యూదయను సంపాదించిన తర్వాత అతను మతద్రోహులైన యూదులకు మరణశిక్ష విధించెను. సంఘమును, రాష్ట్రమును బాగుచేసెను. దేవాలయము యొక్క గోడలను, యెరూషలేము యొక్క గోడలను, యెరూషలేము యొక్క ప్రాకారాలను తిరిగి నిర్మించెను. రోమా సామ్రాజ్యం సహాయంతో హెరాక్టిడిస్ నిర్వహకత్వంలో తన తండ్రిగా నటించిన అంతియొకస్ ఎపిఫనెస్‌కు బదులుగా సిరియాదేశపు కిరీటమును పొందుటకు అలెగ్జాండరును ఎన్నుకొను సమయంలో 7 సం॥ల నుండి ప్రధానయాజకుడు లేనందున యోనాతాను యాజకుని అంగీ ధరించెను.

థెమెత్రియస్ యోనాతానుకు అనుకూలమ్మెన అవకాశాలు కల్గించినప్పటికీ ఈ వాగ్దానములు నిజముకావని కేవలం తాత్కాలిక పనుల కొరకేయని గ్రహించి క్రొత్తరాజును, అనుకూలమైన అలెగ్జాండరు యొక్క ప్రతిపాదనలను అంగీకరించెను. థెమెత్రియస్‌ను కొట్టి చంపెను. గనుక అలెగ్జాండర్ సిరియా సామ్రాజ్యమునంతటికి అధికారిగా ఉండెను. మరియు అతడు ఐగుప్తు రాజైన టోలమీ యొక్క కుమార్తెయగు క్లియోపాత్ర యొక్క వివాహానికి యోనాతానును ఆహ్వానించెను. మరియు అతనికి వ్యక్తిగతమ్మెన గొప్ప సన్మానములతోపాటు యూదయలోని సైన్యమంతటికి సైన్యాధికారిగా మరియు తన యింటిని శుభ్రపరచుటలో ప్రధానమ్మెన వ్యక్తిగా క్రీ॰పూ॰ 51 సం॥లో నియమించెను.

కాలొసిరియా గవర్నరైన అపొల్లొనియస్ ద్వారా త్వరలోనే ఈ అభివృద్ధి చెరపబడినది. ఇతడు థెమెత్రియస్‌తోను, అతని కుమారునితోను భాగము పొందెను. థెమెత్రియస్ కుమారుడు అతని సోదరుడు అతని సోదరుడ్కెన అంతియోకస్‌తో శ్రమ కాలమందు క్రేతు పట్టణమందు దాగుకొనియుండి జామ్నియా వరకు సైన్యముతో నడచి యోనాతానుతో యుద్ధము చేయుదమని సవాలు చేసిరి. యోనాతాను 10,000 మంది పురుషులతో బయలుదేరి శత్రువు చేతినుండి యొప్పేను తీసికొని అపొల్లొనియస్ యుద్ధమును విరమింపచేసి అతనిని కొట్టి అజొటాస్ వరకు సైన్యాన్ని వెంటాడి 8,000 మంది పురుషులను చంపిరి. దాగోను దేవాలయమును పట్టణమును కత్తిచేత, అగ్నిచేత పాడుచేసెను.

అతడు అలెగ్జాండరు యొక్క ప్రేమను పొందెను. గనుక అతనికి పర్షియా రాజకుటుంబము యొక్క గుర్తు అయిన ఒక బంగారు లోహమును పట్టణమును ఎక్రాను పరిసర ప్రాంతములను ఇచ్చెను. తరువాత సిరియాలో ఒక ఆశ్చర్యమైన తిరుగుబాటు జరిగెను. అలెగ్జాండరు అతనికి సహకారిగా టోలవిరీ ఫిలోపేటర్‌ని పలిచెను.

తన కుమారుడు అలెగ్జాండరు తన మరణమునకై కుట్ర చేయుచు తన కుమార్తె క్లియోపాత్రను వివాహమాడెనని అనుమానంతో ఆమెను అలెగ్జాండరు పోటీదారుడైన థెమెత్రియస్‌కి ఇచ్చి అలెగ్జాండరునుండి తన హస్తములు వెనుకకు చాచి థెమెత్రియస్‌ను తన పూర్వికుల సింహాసనం మీద యుంచెను. పూర్వ విజయం నొందిన తర్వాత అలెగ్జాండరును అరేబియాకు పారిపోవునట్లు బలవంతము చేసెను. మరియు ఆ దేశపు రాజైన జబ్దియా అతని తలను నరికి టోలమీకి పంపెను. ఈ సంఘటన క్రీ.పూ. 14వ సం॥లో జరిగెను. **(సశేషం)**

సాక్ష్యము

# నా ప్రధానయాజకుడు

మనము నమ్మదగిన వారము కాకపోయినా మనలను ఏర్పరచుకున్న దేవుడు నమ్మదగినవాడు. నేను ఉన్నవాడను, అనువాడనని స్పష్టంగా మోషేతో మాట్లాడి ఇశ్రాయేలును రక్షించిన దేవుడు పాపినైన నన్ను వెదకి రక్షించారు. భూమికి పునాదులు లేనప్పుడు దేవుడు తన ప్రణాళికలో ఏర్పరచుకొని తన చిత్తానుసారంగా నా జీవితాన్ని నడిపిస్తూ నా సాక్ష్యాన్ని మీకందించే గొప్ప భాగ్యమిచ్చినందుకు దేవునికి స్తుతులు.

నా పేరు చిట్టిబాబు. నేను పక్కా అన్యుల కుటుంబంలో పుట్టినవాడను విగ్రహారాధికుడిని. బ్రహ్మ, విష్ణు, శివుడు త్రిమూర్తులు ముక్కోటి దేవతలు మా వాళ్ళే అని తలంచే వాడిని. బాల్యం నుండి దేవుణ్ని వెదికే మనస్సు ఉండేది.

మా పిన్ని ఒక మంచి డాక్టరుగా విజయవాడలో ఉండే వారు. నా బాల్యం అంతా వారితో గడిపేవాణ్ని వారింటికి వచ్చే శ్రీగణపతి సచ్చిదా నందమైసూరు స్వామిజీ దేవుళ్ళు గారితో మాట్లాడే వాడిని. ఆయన దేవుళ్ళతో మాట్లాడేవాడని నమ్మి హోమంలో పూలదండ నేస్తే విష్ణుమూర్తి మెడలో ధరించేస్తారని అంటే నేను గుడ్డివానిలా నమ్మేవాడిని. బాల్యంలో నాకు స్నేహితులంటే పిచ్చి ప్రేమ. రంగారావు అనే స్నేహితునికి ఒక బంగారు ఉంగరము చేయించి బహుమతిగాయిచ్చాను. అతను మా యింటికి వచ్చి నప్పుడెల్లా ఆ ఉంగరం చూచుకొని అది స్నేహబలం అని తలంచే వాడిని. నేను లయోలా కాలేజీలో ప్రవేశించాను. నా స్నేహితుడు నేను బై.పి.సి తీసుకున్నాము.

ఒకరోజు మా పిన్ని బాబాయిగార్లతో కారులో గుడికి వెళ్ళే దారిలో మా స్నేహితున్ని చూచాను. నన్ను పట్టించుకోనే స్నేహితుడు నేనిచ్చిన రింగు పోగొట్టాడు. నా జీవితం వ్యర్థం అనిపించింది. బల్ల డ్రాయరు తీయగా నిద్ర మాత్రలు చూచి అవి పొడిచేసి త్రాగాను. నా పరిస్థితి మా పిన్ని, వాళ్ళ బ్బాయిలు గమనించి గుంటూరుకు ఆస్పత్రిలో చికిత్స చేయగా బ్రతికాను. అది 1/2 గంటలో కక్కించారు. 1971 మే 21 తేది జరిగిన దుర్ఘటన దేవుని శక్తి నా పట్ల పని చేసి బ్రతికించింది. ఎందుకంటే తల్లి గర్భంలో పుట్టకమునుపే ఏర్పరచుకున్న సాధనం గనుక చావురాలేదు.

ఆ రోజుల్లో మా ఒకేఒక్క మామయ్య, అమ్మ తమ్ముడు చౌదరి గారి భార్య విజయకుమారి గారు వారి అక్క బేబీ గారు నన్ను చాలా ఆప్యాయంగా చూచేవారు. మా అత్తయ్యలు యిద్దరూ గొప్ప క్రీస్తు విశ్వాసులు యేసును అంగీకరించి ఆయన ప్రేమలో సాగిపోతున్నారు. వారి నమ్మకం గూర్చి నాకెప్పుడు చెప్పలేదు. క్రైస్తవులంటే తక్కువ వారనే చిన్నచూపు కలిగి ఉండే వాడిని.

మనం తండ్రిని మార్చుకోలేనట్లే మతం మార్చుకోలేము. నా యింటి పేరుకు, త్రిపురనేని వంశానికి మంచిపేరు తేవాలనే ఆశ ఉండేది. ఎదుటి వాళ్ళకు అపకారం చేయరాదనే భావం నాలో ఉండేది. భయానికి డబ్బుకు మనుష్యులకు లొంగేవాడిని కాదు. “చిట్టిబాబుకు చదువు రాదు పిచ్చి కబుర్లు, అనాలోచన పనులు చేస్తాడు” అని సన్నిహితులు గొణుగుడు వల్ల మద్రాసు నటి సావిత్రి ఇంటికి పారిపోయాను.

నటి సావిత్రి గారి దగ్గర ఉన్న రోజుల్లో ఒక గురువు ద్వారా జోతిష్యం నేర్చుకున్నాను. సినిమాలో అవకాశాలు రాలేదు. విజయవాడ వచ్చి “సావిత్రి జ్యోతిష్యాలయం” అనే బోర్డుపెట్టి అందరికీ వాళ్ళ భవిష్యత్తు గురించి చెప్పేవాడిని. ఏ శక్తితో చేప్పానో తెలియదు. నేర్చుకున్న కొన్ని అంశాలలో ఎలాగో ఆ పనిలో రాణించాను. ఇంతలో భాను అనే అనుకూలవతితో వివాహం, సాయిపవన్ అనే బాబు కల్గడం దేవుని కృప. ప్రభువు దయ వల్ల ఇంజనీరింగ్ కాకినాడలో సీటుపొందాడు.

ఆ రోజుల్లో పెద్దత్తయ్య విజయలక్ష్మిగారి రెండవ బాబు బన్నుకు కేన్సర్ వ్యాధి సోకడంతో, పూజలు వద్దనుకున్న అత్తయ్య ఏదో పరధ్యానంలో బన్ను విషయమై ఆశతో ఏ పుట్టలో ఏ పాముందో వాడు బాగుపడితే చాలని పూజలకు అనుమతించింది. వ్యాధి ఆరంభంలో నన్ను సాయిబాబాకు 40రోజులు పూజలు చేయమని అడగగా, అలాగే చేసాను. నేనైతే ఆ రోజుల్లో సాయిబాబా బాగుచేసాడు. ఇంగ్లాండు

ట్రీట్మెంట్‌కు పంపి స్వస్థత యిచ్చారని నమ్మాను.

రోడ్డు మీద వెళ్తుంటే కరెంటు స్థంబాలు గోడలపై యేసే దేవుడు, యేసే రక్షకుడు. యేసే దేవుడు అని వ్రాసింది చూస్తే చాలా కోపం వచ్చేది. ఎందుకటే బన్ను మరణవార్త నన్ను అంతగా కృంగదీసింది. దేవుడు ఎవరైనా సరే బన్నును ఎందుకు మరణంపాలు చేసాడు? అనే బాధ నాలో ఎక్కువైంది. నా దేవుడు సజీవుడు అని ధైర్యంగా సాక్షము ఇవ్వలేని స్థితి అత్తయ్యది. బాబు మరణం తర్వాత పేతురువలె పశ్చాత్తాపపడి మరింత దేవునికి దగ్గరయింది. చనిపోయే ముందు బన్ను క్రీస్తు వాక్యాన్ని వాళ్ళ అమ్మతో చదివించు కున్నాడు.

యేసు రక్షకుడు కాదు భక్షకుడుగా భావించేవాడిని. నా గూర్చి, నా రక్షణ గూర్చి మా అత్తయ్యలిద్దరూ ప్రార్థించే వారు. పెద్దత్తయ్య విజయలక్ష్మికి ఒక కల వచ్చింది. చిట్టిబాబు సైకిలు స్టాండు కొంటున్నాడని, “అత్తయ్య ప్రార్థించండి” అని అడిగాడట కలలో. ఆమె నిజంగానే ప్రభువు చిత్త ప్రకారము చిట్టిబాబు ఆయన చిత్తంలో ఉన్నాడని నమ్మి రక్షణకై ప్రార్థించడంతోపాటు రక్షణను గూర్చి వివరించింది. మా పెద్దత్తయ్య ఇంట్లో భర్తగారి పూజలు ఒక గదిలో, మరొక గదిలో యేసు ప్రభువు గూర్చి ప్రార్థనలు, ఇవి నాకెంతో ఆనందంగా భావించాను. భార్య భర్తిలిద్దరూ ఏదో భక్తిలో ఉన్నారని సంతోషమే గాని, విడివిడిగా ఉండే భక్తి ఎంత నరకమో నాకు తర్వాత తెలిసింది.

నా ఆధ్యాత్మిక తపనకు అంతం లేదు. ఏదో ఆందోళన, గలిబిలి ఉండేది. పెద్దత్తయ్య చిన్నత్తలు రక్షణ గురించి మాటలు, వారి స్నేహితురాలు అంబికేశ్వరి క్రీస్తును నమ్మింది. మంచము మీద ఉండే ప్రభువును స్వీకరించి, ప్రభువును చూచింది. యీ మాటలన్నీ నాలో విశ్వాసం కలిగించాయి. చిన్నగా క్రీస్తు వైపు ఆకర్షితుడనైనాను.

నేను పాపిని అని ఎవరు చెప్తారు? దైవసేవకులా, బైబిలా? నీకు నీవే తెలిసికుంటావా? నిశ్చయముగా బైబిలే. మనపాపములకు క్షమాపణ ఉంది. మనపాపాలకు మారుగా క్రీస్తు సిలువ శిక్ష అనుభవించి మరణించి తెరిగి లేచాడని చెప్పగలిగేది బైబిలే.

పాపక్షమాపణ పొందినట్లు ఎలా తెలిసికుంటావు? బైబిలు ద్వారానే. యేసు రక్తం ప్రతి పాపము నుండి మనలను పవిత్రులుగా చేయును. రక్షణ అనగానేమి? అపాయము నుండి తప్పించుకొనుట. నా మాట వినువాడు నిత్య జీవము గలవాడు. వాడు తీర్పులోనికి రాక మరణంలో నుండి జీవములోనికి దాటియున్నాడు.

2 కొరింథి 5:17, ఎవడైనను క్రీస్తు నందున్న యెడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను. ఇదిగో క్రొత్తవాయెను. రోమా 8:1, కాబట్టి యిప్పుడు క్రీస్తు నందున్న వారికి ఏ శిక్ష విధియులేదు.

క్రీస్తును విశ్వసించి పాపక్షమాపణ ద్వారా రక్షణాను భవాన్ని కొత్త జీవితాన్ని పొందుకోవడం ప్రతి జీవికి అవశ్యకత అని తెలుసుకున్నాను. ఒకరు రక్షింపబడాలంటే ప్రసవవేదన కావాలి అని అత్తయ్య అన్నారు.

మనము దేవున్ని ప్రేమిస్తే దేవునితో ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తాము. ఆ తరువాత రోజే నాకు దైవ దర్శనం కల్గింది. మనస్సులో రక్షణ, పాపక్షమాపణ ప్రార్థన అంశాలు నన్ను గుచ్చి గుచ్చి ప్రశ్నించినట్లు భావన. దేవునితో సన్నిహితంగా ప్రార్థన ద్వారా గడపాలనే ప్రగాఢ కాంక్ష కావాలి. చివరిగా క్రీస్తు రక్త నిబంధన అనగా సాతాను శక్తులను బలంగా ఎదిరించేది మన ప్రార్థనయే.

ప్రభువు నా రక్షకుడు అని నేను పూర్తిగా నమ్మి. ఈ ఆయనలో ఏకీభవించాలంటే బాప్తీస్మము అవసరమని బైబులు పఠనం ద్వారా గ్రహించాను. నమ్మి బాప్తీస్మం పొందిన యెడల రక్షింపబడగలననే నిండు విశ్వాసంతో బాప్తిస్మము పొంది నా సాక్ష్యాన్ని నా స్నేహితులు బంధువుల మధ్య ప్రకటిస్తూ ప్రభువు ప్రేమలో కొనసాగుపోతున్నాను.

ఇప్పుడు అనిపిస్తుంది భారతీయులంతా రక్షింపబడునట్లు యేసే దేవుడు అని గొంతెత్తి అరవాలి అని. నేనే మార్గం, సత్యం, జీవం అన్న సజీవుడైన క్రీస్తును నమ్మి సేవించాలి. ఇదే నా అనుదిన ప్రార్థన. ఎందుకంటే ఏ ఒక్కరూ నశించుట ఆయన చిత్తం కాదు. అందరూ నశింపక నిత్యజీవాన్ని పొందుకోవాలనే నా నిరంతర తపన. దేవుని స్తోత్రములు, ఆమేన్.

## కొడవటికంటిగారి రచనలు

| | | |
|---|---|---|
| 1. | మడిమెను పట్టుకొనినవాడు | రూ. 40 |
| 2. | జప్పుత్పనేహు | రూ. 250 |
| 3. | అపొస్తలుడు | రూ. 250 |
| 4. | నా చిత్తానుసారుడు | రూ. 250 |
| 5. | మిక్కిలి సాత్వికుడు | రూ. 150 |
| 6. | విశ్వాసంలో ఓ మెట్టు | రూ. 60 |
| 7. | విశ్వాసంలో మరో మెట్టు | రూ. 65 |
| 8. | తోటలో పనివాడు | రూ. 20 |
| 9. | గోత్రకర్త (యాకోబు) | రూ. 50 |
| 10. | నా కుటుంబము | రూ. 25 |
| 11. | నా దూత (బాప్తిస్మమిచ్చు యోహాను) | రూ. 50 |
| 12. | నా కుమారి (రూతు) | రూ. 60 |
| 13. | నా స్నేహితుడు | రూ. 50 |
| 14. | అంత్యదినములలోని యధార్థ ప్రవక్త | రూ. 50 |
| 15. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -1 | రూ. 65 |
| 16. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -2 | రూ. 65 |
| 17. | ప్రయాణంలో ఓ మజిలి | రూ. 65 |
| 18. | నాజరు (సమ్సోను జీవిత చరిత్ర) | రూ. 65 |
| 19. | సువార్తలలోని యేసుకథ | రూ. 75 |
| 20. | యేసుకథ రెండవ భాగం | రూ. 75 |
| 21. | యేసుకథ మూడవ భాగం | రూ. 75 |
| 22. | జీవనమంతయు | రూ. 40 |
| 23. | టాల్‌స్టాయ్ కథలు 1 భాగము | రూ. 65 |
| 24. | టాల్‌స్టాయ్ కథలు 2వ భాగము | రూ. 65 |
| 25. | ఓ చినుకునవుతా... | రూ. 30 |
| 26. | గుంట నుండి మింటికి | రూ. 50 |
| 27. | విశ్వాసము విజయము-1 | రూ. 70 |
| 28. | విశ్వాసము విజయము-2 | రూ. 70 |
| 29. | విశ్వాసము విజయము-3 | రూ. 70 |
| 30. | హదస్సా | రూ. 70 |

పుస్తకములు కావలసినవారు :
రెవ. డా॥ కొడవటికంటి ఇమ్మానియేల్ రాజేంద్ర
కృపాదానంగారివీధి, క్లోపేట, 6వ లైను
ఒంగోలు-523001
ప్రకాశం జిల్లా, ఫోన్ : 9440217726

## సండేస్కూల్/వి.బి.యస్ బుక్స్ & గేమ్స్

| | |
|---|---|
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-1 | రూ. 50/- |
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-2 | రూ. 50/- |
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-3 | రూ. 50/- |
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-4 | రూ. 50/- |
| క్రిస్మస్ బహుమానం యాక్టివిటి బుక్ (స్టిక్కర్స్‌తో) | రూ. 80/- |
| క్రిస్మస్‌స్టోరి కలరింగ్ బుక్ (స్టిక్కర్స్‌తో) | రూ. 80/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-1 | రూ. 50/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-2 | రూ. 35/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-3 | రూ. 70/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-4 | రూ. 70/- |
| సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-1 | రూ. 50/- |
| సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-2 | రూ. 50/- |
| సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-3 | రూ. 50/- |
| మార్గము-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 35/- |
| ఆత్మఫలము-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 35/- |
| బైబిల్‌బాలలు-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 35/- |
| ధన్యతలు-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 50/- |
| విధేయత యాక్టివిటీ బుక్ | రూ. 50/- |
| దేవునియందలి భయభక్తులు యాక్టివిటీ బుక్ | రూ. 50/- |
| అబ్రాహాము యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| బిగినర్స్ యాక్టివిటి బుక్ (ఒ.టి.) | రూ. 25/- |
| బిగినర్స్ యాక్టివిటి బుక్ (యన్.టి.) | రూ. 25/- |
| సండేస్కూల్ సాంగ్స్ బుక్ | రూ. 100/- |
| సండేస్కూల్ డైరి | రూ. 75/- |
| సండేస్కూల్ మోరల్ స్టోరీస్ బుక్-1 | రూ. 35/- |
| సండేస్కూల్ మోరల్ స్టోరీస్ బుక్-2 | రూ. 50/- |
| సండేస్కూల్ మోరల్ స్టోరీస్ బుక్-3 | రూ. 75/- |
| సండేస్కూల్ టీచర్స్ గైడ్ | రూ. 60/- |
| సంఘకాపరి-సండేస్కూల్ | రూ. 50/- |
| సండేస్కూల్ స్కిట్స్ | రూ. 50/- |
| సండేస్కూల్ మెమోరి వర్సెస్ బుక్ | రూ. 15/- |
| సండేస్కూల్ స్టిక్కర్స్ (32 ప్యాక్) | రూ. 160/- |
| బైబిల్ ఇండెక్స్ గేమ్ | రూ. 350/- |
| బైబిల్ ఫ్యామిలి నేమ్స్ గేమ్ | రూ. 350/- |
| బైబిల్ నేమ్స్ గేమ్ | రూ. 450/- |
| బైబిల్ వర్సెస్ స్టార్ గేమ్ | రూ. 400/- |
| బైబిల్ నేమ్స్ ప్రిడిక్షన్ గేమ్ | రూ. 150/- |
| బైబిల్ క్విజ్ గేమ్ | రూ. 400/- |
| యానిమల్స్ అండ్ బర్డ్స్ ఇన్ బైబిల్ గేమ్ | రూ. 400/- |
| హెవెన్ అండ్ హెల్ మెమోరి వర్సెస్ గేమ్ | రూ. 550/- |

### బైబిల్ లిటరేచర్ మినిస్ట్రీ
ఫోన్ : 9440217726

# నీ సృష్టికర్త

మానవుని పట్ల దేవుడు ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉన్నాడు అనుటకు ఎటువంటి గ్రంథాలు చదవక్కరల్లేదు పరిశోధనలు చేయక్కర్లేదు. కేవలం ఎవరికి వారుగా తమను తాము తెలుసుకొనుటకు కాస్తంత సమయాన్ని వెచ్చిస్తే చాలు. మానవుని కొరకు ఏర్పాటు చేయబడిన అందమైన ప్రకృతి, మానవుని మనుగడకు అనుకూలమైన వాతావరణం, నిరంతరం పనిచేసే బృహత్తరమైన శరీర నిర్మాణం ఇవన్నీ దేవునికి మానవుని పట్ల ఉన్న ప్రేమకు నిలువెత్తు నిదర్శనాలు.

చిన్నప్పుడు పాఠశాలలో ఇంద్రియములు ఐదు అని మనం అందరం నేర్చుకున్నాం. సైన్స్ పరిధికి అందిన ఇంద్రియాలు ఐదే అవి ముక్కు, చెవి, కళ్ళు, నాలుక, చర్మం. ఇవి బాహ్య ప్రపంచం(ప్రకృతి)తో మనిషిని అనుసంధానం చేయుటకు లేదా అనుభవించుటకు ఉపయోగపడే ఇంద్రియాలు. ఈ ఇంద్రియాలు పనితీరు వాటి సృష్టికర్తయైన వాని జ్ఞానమును బట్టి అమోఘమని గత సంచికలలో తెలుసుకున్నాము.

కేవలం ఇవే కాక, సైన్స్ పరిమితికి అందని, నేటి మేటి విజ్ఞానం, టెక్నాలజీ వివరించలేని అంతరింద్రయములను దేవుడు మనిషికి కలుగజేశాడు.

సృష్టిలోని ఏ జీవితో పొంతన లేని విధంగా దేవుడు మనిషికి ఆలోచన, అంతరంగము, మనస్సాక్షి, అనుభూతి, ఆత్మ అను అంతరింద్రియములను కలుగజేశాడు. ఇదొక అద్భుతం. దానిని అక్షరాలలో వివరించడం అసాధ్యం అది కేవలం ఎవరికి వారుగా అనుభవించవసిన భావన.

కీర్తనకారుడైన దావీదు ఇలా అంటున్నాడు “నా అంతరింద్రయములను నీవే కలుగజేసితివి నా తల్లి గర్భమందు నన్ను నిర్మించినవాడవు నీవే. నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి. అందునుబట్టి నేను నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను” కీర్తనలు 139: 13,14

దావీదు తనను గూర్చి తను ఆలోచించుకుంటున్నాడు ఫలితంగా దావీదు ఆశ్చర్యంతో దేవునికి, ఆ సర్వశక్తునికి భయపడుతున్నాడు అంతేకాదు. అంతటి మహాజ్ఞాని పట్ల కృతజ్ఞతను కలిగి ఆయనకు స్తుతులు చెల్లిస్తున్నాడు.

మనం గుర్తించనప్పటికి, మనం అడగకపోయినప్పటికి దేవుని మహా కృపను బట్టి మన పుట్టుక, మరణం రెండూ కూడా చాలా ఉన్నతమైనవి. వాటిని గురించి ఆలోచించన వారే ఈ ఉన్నతమైన సృష్టి వెనుక ఉన్న సృష్టికర్తను, ఆయన వ్యక్తిత్వాన్ని గుర్తించగలుగుతారు.

ఈ అంతరింద్రయాలే మనలను దేవుని గుర్తించుటకు, దేవున్ని తెలుసుకొనుటకు, సరియైన రీతిలో దేవుడు మెచ్చే విధంగా ఆలోచించుటకు, కనులకు కనిపించే ఈ లోకాన్ని కాక దానిని నిర్మించిన దేవుని వద్దకు నడిపించుటకు శక్తి గల జ్ఞానాన్ని గ్రహించగలే అవయవాలు/ ఇంద్రియాలు.

మన పుట్టిన తరువాత మనం అనుభవించే ఆనందం, దుఃఖం,కష్టాలు,సుఖాలు ఇవి తాత్కాలికమైనవి, ఇవి మనలను సత్యం వైపు నడిపించుటకు మన ఆలోచన సరళిని అంతరింద్రియములను, సరిచేయుటకు ఏర్పాటు చేయబడినవి అని గ్రహించాలి.

బయటకు కనపడని మన అంతరింద్రయములను దేవుని చేరుటకు కాక, మనుష్యుల ముందు వేషధారణ కలిగి ఉండుటకు నేటి మానవుడు ఉపయోగించుట, అందులో క్రైస్తవులు మినహాయింపు కాకపోవుట వలననే క్రైస్తవ్యం నేడు పతానవస్థకు చేరుకున్నది. ఫలితంగా కొందరు క్రీస్తును అవహేళన చేయుటకు క్రైస్తవ్యం కారణమౌతుంది. ఇది బహు దుఃఖదాయకం.

ఈ నూతన సంవత్సర సందర్భముగానైనా నీ అంతరంగమును పరిశీలించుకొనుటకు సమయమును వెచ్చించి నీ సృష్టికర్తను గుర్తెరుగుము.

ఆధునిక దృక్పథం

**క్రొత్త కోణాలు**

# 11. ధన్యతలు : సమాధానకరులు - దేవుని కుమారులు

**"సమాధానపరచు వారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడుదురు" మత్త.5:7**

Blessed are the peace-makers, for they shall be called sons of God

**'సమాధానం', 'దేవుని కుమారులు' అనేమాటలకు సరియైన అర్థాలు తెలుసుకొంటే తప్ప ఈ ధన్యతను గ్రహించటం కష్టమౌతుంది. సమాధానమంటే అలజడి లేకపోవటమే కాదు. సంఘర్షణ లేనిది సమాధానం లేదు. దేవుడే సమాధానకర్త. యేసు ఒక్కడే దేవుని జనతైక కుమారుడు. దేవుని సమాధాన కార్యం చేసేవారే దేవుని గుణాలు ప్రదర్శించే 'కుమారులు'. అదే వారి ధన్యత.**

ఈ వ్యాసం క్రొత్తకోణాల్లో సదకొండోది ధన్యతల్లో ఏడోది. ఈ వ్యాసంలో 'సమాధానం', 'కుమారులు' అనే మాటల అర్థాన్ని మనం గ్రహించాలి.

## సమాధానం

'సమాధానం' అనేమాటను ఇంగ్లీషులో (peace) అన్నారు. దాన్నే గ్రీకులో (అంటే, క్రొత్త నిబంధన్ని రాసిన భాషలో) 'ఐరేనే' *(eirene)* అని, హెబ్రీ బాషలో 'షాలోం' *(Shalom)* అని అంటారు. హెబ్రీ భాషలో 'సమాధానం' అన్ని సందర్భాల్లో అలజడి లేని స్థితిని సూచించదు. అంటే, ఏ కష్టం, నష్టం, ఆపదమొదలైనవి లేకుండా ప్రశాంతంగా ఉండటం అని కాదు. ఈ వ్యాసంలో ఈ రహస్యాన్ని మనం గ్రహించాలి. ఉదహర ణకు, యోబు చరిత్రలో యధార్థవర్తనుడు, న్యాయవంతుడు, దేవునియందు భయభక్తులు గలవాడు. అతడు సంతానం, జంతు సంపద, ఐశ్వర్యాలతో తులతూగుతూ ఉన్నాడు. అక్కడి వరకు తన జీవితంలో ఏ అపశృతి లేదు. సమస్తం ప్రశాంతంగా ఉంది. అంతలో ఆశనిపాతం. క్షణంలో తన కుమారులు, గొడ్డు గోద, సిరి సంపదలు, యావత్తు పోయాయి. ఆ స్థితిలో అతనికి సమాధానం ఉండదు. వాస్తవానికి అతడు పై వస్త్రం చింపుకున్నాడు. తల వెంద్రుకలు గోరిగించుకొన్నాడు. అంతా అలజడికి సూచనలు. కాని, 'యెహోవా ఇచ్చెను. యెహోవా తీసుకొనిపోయెను. యెహోవా నామమునకు స్తుతి కలుగును గాక' అంటున్నాడు. (1:21). ఎంత ప్రశాంతత! ఎంత సమాధానం! హెబ్రీలో 'షాలోం' అనే మాట ఒక మానవుని అత్యున్నత శ్రేయస్సును కూర్చేది సమాధానమవుతుంది. ఈ మాటను జాగ్ర త్తగా అర్థం చేసుకోవాలి. అత్యున్నత శ్రేయస్సు కూర్చటంలో, కలుగటంలో, అత్యంత హాయి ఉండొచ్చు లేకపోవచ్చు. ఒక తల్లి ప్రసవం ఎంత బాధాకరమో కన్న తల్లులకే తెలుసు. చూచేవారు హడలెత్తుతారు. అయినా, ఆ తల్లికి ఆ బిడ్డను నేలమీదకు తేవడం ఎంతో శాంతి సమాధానాలిస్తాయి కదా! 'సలాం' అని క్రైస్తవులు వాడే అరబ్బీ లేక ఉర్దూ మాట ఒక ఆశీర్వచనంతో కూడిన పలుకరింత (Greeting). Good Morning, 'నమస్కారం' వంటి మాట, దాని అర్థం, సమాధానం కలుగును గాక!' అని. అలా అనటంలో అతనికే కీడు ఉండకూడదని కోరుకున్నట్లు మాత్రమే కాదు. అతనికి సమస్త శ్రేయస్సు కలుగాలనేది ముఖ్యం. యేసుప్రభువు పుట్టినప్పుడు దూతలు గానం చేశారు. '..... ఆయన కిష్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానం కలుగును గాక!' అని (లూకా 2:14). అయితే, మానవ మాత్రుల సహజాలోచనల్లో ఎంతమాత్రం సమాధానం వచ్చింది? యేసు పుట్టిన రెండేళ్ళల్లో హేరోదు బేత్లెహేములోనేకాక సకల ప్రాంతాల్లో ఉన్న రెండేళ్ళ మగశిశువులందరిని వధించాడు. ఏడ్పులు, అంగలార్పులు, మహారోధన ధ్వని వినవచ్చింది. (మత్త.3:16-18). యేసు 30వ యేట పరిచర్య ప్రారంభిం చింది మొదలు ఆయనను చంపటానికి చూడలేదా? తుదకు తన 33వ యేట ఘోర సిలువ మరణం పొందలేదా? సమా ధానం వచ్చిందా? యిహలోక ఆలోచనల ప్రకారం! అయినా, యెషయా, యేసును 'సమాధానకర్తయగు అధిపతి' అనే పేరుతో ప్రవచించాడు. అది అలా ఉంచండి. రెండువేల సంవ త్సరాల క్రైస్తవ సంఘ చరిత్రలో క్రైస్తవులు రాళ్ళతో కొట్టబడ్డారు: ఖడ్గానికెరవేయబడ్డారు: సింహాలకు బఠాణీ గింజలయ్యారు; అగ్నిలో సమిధలయ్యారు.... ఈనాటికీ హింసకు బలిపశువు లౌతున్నారు. కనుక, 'సమాధానం' అనే మాట అర్థం, భావం, తాత్పర్యంలో ఏదో ప్రత్యేకత ఉంది.

## **సమాధానపరచువారు** (Peace Makers)

ధన్యులయ్యేది సమాధానపరచు వారు. అంటే సమాధాన కాముకులు *(Peace-lovers)* అని కాదు. సమాధానం కాంక్షించి, అదంటే యిష్టం అనేవారు కాదు. తప్పుడు విధంగా సమాధానపరచాలంటే సమాధానం రాకపోగా గందరగోళం, తగువులాటలే కలుగుతాయి. కొన్నిసార్లు సమాధానపడబోతే సంఘర్షణ తటస్థిస్తుంది. సమాధానకర్తలనేవారు ఆ పరిస్థితిలో వారేమి చేసినా ఇంకా రెచ్చిపోతారని ఆ స్థలంనుండి అంతర్ధాన మవుతారు. కొంతమంది క్రైస్తవ నాయకులు వారు జరిపే సభల్లో కాస్త అలజడి వస్తే ఏదో ఒక కీర్తనను మైకులో గట్టిగా పాడి క్లుప్త ప్రార్థన, అంతకన్నా క్లుప్తంగా ఆశీర్వాదమడిగి అక్కడకక్కడికే ఆ సమస్యను వదిలివేస్తారు. సమయమిస్తే కాలం చల్లబరుస్తుందనేది ఒక ఉవాచ. అయితే సమాధానపర చటంలో కొన్నిసార్లు బలప్రదర్శన అవసరం కావచ్చు. చాలా సార్లు శాంతి, సంఘర్షణను వెంబడిస్తుందా అన్నట్లుంటుంది. అనాది నుండి యుద్ధాలు, ప్రపంచ యుద్ధాలు, శాంతి సమాధానాలు నెలకొల్పటానికే అని ప్రతివాదు చెపుతాడు. నిరంకుశ పరిపాలకులు (dictators) మరి ఎక్కువగా అరచి చెపుతారు. కనుక, సమాధానపరచువారు అంటే సమస్యను ప్రక్కకు పెట్టి కృత్రిమమైన సమాధానాన్ని, పరిష్కాలను తేవడంకాదు.

నేడు క్రైస్తవ సంఘాల్లో, కన్వెన్షన్లలో ఎక్కడ చూచినా అలబడి, ఘర్షణ, తగవులు, తలలు పగలకొట్టుకొనేదాకా వస్తుంది. తలలు పగిలేది సమాధానకర్తల వేషంలో ఉండే స్వార్థపరులైన నాయకులకు కాదు. వారు రెచ్చగొట్టిన అమా యక విశ్వాసులకు. అయినా, పూర్వపు రోజుల్లో అశాంతి, ఆసమాధానం ఏదో విశ్వాస ప్రమాణికాల (Articles of Faith) మీదనో, వేదాంత సిద్ధాంతాల (Doctrines) మీదనో వచ్చేది. ఇప్పుడలా కాదు. సంఘ పితరులు, సంస్థాపకులు దేవుని పేరిట సంపాదించిన ఆస్తుల, సంఘచందాల, అధికార హోదాల పంపకాల్లోనే వస్తున్నాయి. ఎవరు కోరింది (వాటా) వారికి ముట్టితే 'రాజీ' పడతారు. రాజీలు సమాధానం కాదు. అందుకే, యిర్మీయా ప్రవక్త 'సమాధానము లేని సమయమున సమాధానము, సమాధానము అని చెప్పుచూ నా ప్రజలకున్న గాయమంతను పైపైన మాత్రమే బాగుచేయుదురు' (6:14) అని గర్జించాడు.

### దేవుని కుమారులు – Children of God.

KJVలో కుమారులను Sons అని కాక Children అనే అనువాదం ఉంది. గ్రీకులో 'హ్యోయాయ్' (huioi) అనే మాటకు Sons, లేక Children. జంతువుల మగశిశువు Foal అనేదానికీ వర్తిస్తుంది. సాంప్రదాయంలో కుమారులు వారసులౌతారు. అయితే, హెబ్రీ భాషలో విశేషణాలంతగా ఉండవు. కనుక, ఒక వ్యకిని వర్ణించాలంటే ఆ వ్యక్తి వేర్వేరు గుణగణాలను వ్యక్తం చేసే విశేషణాలను వాడటం బదులు, ఆ వ్యక్తి ఫలానా వాని కుమారుడు' అని వ్రాస్తారు. అంటే, ఆ వ్యక్తిలో తండ్రిలో గుణగణాలుంటాయని, దేవుని కుమారుడు అని అంటే దేవుని గుణాలు గలవారనేకాని దేవునికి స్వయానా పుట్టిన వారని కాదు. ఒక విధంగా ఆదామును దేవుడు నిర్మించాడు కనుక, అతన్ని అతని సంతానాన్ని కుమారులు అనవచ్చును. కాని, దేవుని జనతైక కుమారుడు యేసు ఒక్కడే (యోహా. 3:16). అయితే, క్రీస్తు మనలను సహోదరులుగా స్వీకరించిన కారణంగాను, ఆయన దేవుని జనతైక కుమారుడు కావటం మూలంగాను, మనం కూడ దేవుని కుమారులన బడ్డాం. అదే దత్తపుత్రత్వ సూత్రం. అది అటుంచుదాం.

కొన్నిసార్లు, ఒక ఊహాత్మక గుణానికి కొడుకులుగా హెబ్రీలో వర్ణించటం కద్దు. బర్నబాను ఓదార్చే మనిషి, ఆదరణ కలిగించే మనిషి అనటానికి Son of Consolation అనటం జరిగింది. కనుక, సమాధానపరచువారు దేవుని కుమారులనబడతారనటంలో 'సమాధానపరచువారు ధన్యులు ఎందుకంటే వారు దేవుడులాంటి పని చేస్తున్నారు కనుక' అని అర్థం. రోమీ. 5. 15:13; 2కొరింథీ. 13:11; 1థెస్స. 5:23; హెబ్రీ. 13:20లో 'సమాధానకర్తయగు దేవుడు' అని ఉంటుంది. అనగా, సమాధానపరచువాడు దేవుడు. యేసు మాటలలో అట్టి దైవకార్యాన్ని మానవులు చేయగలరనే ఉద్దేశం ఉన్నట్లే!

### ఈ ధన్యత యొక్క ముప్విధ భాష్యం

పై కారణాలవల్ల, ఈ ధన్యతను మూడు విధాలుగా చెప్పొచ్చు. 1 సమాధానం అంటే 'షాలోం' అని చూశాము, షాలోం అంటే– మానవుడు పొందగల అత్యున్నత శ్రేయస్సు లేక మంచి. అనగా, ఇహలోకంలోని మానవులు ఉన్నత దశకు (మానసికంగా, ఆత్మీయంగా, శారీరకంగా కూడా) వచ్చేందుకు

పాటుపడేవారు సమాధానపరచువారు. అట్టివారు ధన్యులు. దేవుడు కూడ మానవుల అభ్యున్నతికి పాటుపడేవాడు కనుక అట్టి మానవ ప్రగతి కారకులు లేక లో కళ్యాణానికి కృషి చేసేవారు దేవుని కుమారులనబడతారు అని భాష్యం చెప్పొచ్చు. ఒక లయోలాగాని, మదర్ థెరిస్సాలాంటివారు ఈ కోవలో ఉన్నారని సులభంగా చెప్పవచ్చు. అబ్రాహాం లింకన్ ఒకసారి అన్నాడు కదా 'నేను ఎప్పుడో ఒకసారి మరణిస్తాను. ఆ ముందు నా గురించి అందరూ చెప్పాలని నేను కోరేదేమంటే: నేను ఎక్కడైనా ఒక పువ్వు మొలుస్తుందని అనుకుంటే అక్కడ ఉంటే పిచ్చిమొక్కను పీకివేసి దాని స్థానంలో ఒకపూలమొక్కను నాటేవాడనని; ఈ దృష్ట్యా యుగయుగాల్లో ఈ మానవజాతి అభ్యున్నతి కోసం ఏ కొంచెం పాటుపడిన వారైనా సమాధాన పరచే వారౌతారు.

2

అది క్రైస్తవ మేధావులు ఈ ధన్యతను కేవలం ఆధ్యాత్మికంగా తీసుకొనేవారు. తన స్వంత మనస్సుల్లో, హృదయాల్లో సమాధానం సాధించగల మనిషి ధన్యుడని, ప్రతి మానవునీ లో మంచి చెడు ఒక అంతరంగిక సమస్యగా ఉంటుంది. మానవుడెప్పుడూ ఒకే సమయంలో రెండు దిశల్లో లాగబడు తుంటాడు. అంటే, ఏదో ఒకమేరకు ప్రతిమనిషి ఒక నడిచే అంతర్యుద్ధం అనవచ్చు. అలాంటి అంతరంగిక రణరంగాన్ని చల్లార్చుకొని, మానసిక శాంతి సమాధానాలను సాధించి దేవుని యెడల హృదయాన్ని సంపూర్ణ సమ్మిళితం చేయగల్గితే తాను ధన్యుడనేది రెండవ భాష్యం.

3

ఈ రెంటికన్నా మరో భాష్యాన్ని యూదా రబ్బీలు తల పోయాలని వాంఛిస్తారు. సమాధానానికి యేసు ఇచ్చిన నిర్వ చనం కూడ దాదాపు అదే. యూదా రబ్బీలు ఒక మానవుడు ఈ లోకంలో సాధించగల అత్యున్నత కార్యం మనిషికీ మనిషికీ మధ్య సరైన సంబంధాలను (right relations between man and man) నెలకొల్పటం. యేసు చెప్పింది కూడా అదే. దేవుణ్ణి సంపూర్ణంగా ప్రేమించటంతో పాటు నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమించుమని. నన్ను ప్రేమించి నట్లు మీరు ఒకనినొకరు ప్రేమించుడి. లోకంలోని అన్ని మతాలకన్నా క్రైస్తవమతంలోగల సువిశేషం ఇదే. మానవుడు దేవునితో సమాధానపడాలి, కాని తోటి మానవునితో కూడ సమాధానపడాలి. ఆ వరుసకొస్తే సమాధాన పరిచేవారు ఎవరిని సమాధానపరచాలి? దేవుళ్ళనా? దేవతలనా? మాన వుల్నేకదా! ఆ మానవులతో నీవు మొదట సమాధానపడకపోతే వారిని నీవెలా సమాధానపరచగలవు? మన క్రైస్తవ పంథాల్లో, గుడులకు హాజరయ్యే వారిలో peace-breakers ఉన్నారు. వారు పాస్టరు కనుసన్నల్లో ఉంటే దేవుని కళ్ళల్లో ఉన్నట్లే అనుకుంటారు. వారి ప్రక్క సీట్లో అటు ఇటు కూర్చున్నవారెవరో కూడ తెలీదు. వారిని పరిచయం చేసుకోవాలనే ప్రయత్నం కూడ ఉండదు. వారి ఆవేదనల్ని కనుక్కోవాలనేది మనస్సుకు తట్టనే తట్టదు. అయితే, వారుకాక peace-makers ఉన్నారు. వారు తెగిన బంధాలను ముడి వేస్తారు. కూలిన వంతెనల్ని తిరిగి కడతారు. ప్రక్కవారిలో ఉండే చేదును తీపిగా మారుస్తారు. ఇది మానవులకు సాధ్యం, వారు దేవుడు చేసే సమాధాన క్రియ చేస్తుంటారు, కనుక, వారు దేవుని కుమా రులనబడతారు. అదే వారి ధన్యత, జన్మసార్ధకత. ఇది ఇందులోని క్రొత్తకోణం!

**వచ్చేమాసం: నీతి నిమిత్తం హింసితులు– పరలోకరాజ్య వారసులు**

## బైబిల్ క్విజ్ - 12 జవాబులు

1. సీబా (2సమూ. 9:2) 2. నాహోషు (10:2) 3. వసంత కాలమున (11:1) 4. యదీద్యా (12:25) 5. తామారు (13:1) 6. తెకోవ (14:1) 7. బెత్మెర్హాకుకు (15:17) 8. షిమీ (16:7) 9. అహీతోపెలు (17:23) 10. యోవాబు (18:14,15) 11. 80 సం॥లు (19:32,35) 12. షెబ (20:1) 13. సౌలును, అతని యింటివారినిబట్టి (21:1) 14. 22:26 15. బెనాయా (23:20) 16. గాదు (24:11) 17. అబీషగు (1రాజులు 1:3) 18. 40 సం॥లు (2:11) 19. వివేకముగల హృదయము (3:9) 20. టాపాతు (4:11) 21. రెండు లక్షల తూములు (5:11) 22. 7 సం॥లు (6:38) 23. 13 సం॥లు (7:1) 24. సీయోను అను దావీదు పురములో నుండి (8:1) 25. 240 మణుగులు (9:14)

# సమస్తము నీ మేలు కొరకే

హన్నాకృప పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

ఈ సృష్టి యావత్తు సృజించిబడినది కేవలం మనుష్యుల కోసమే. మనుష్యులు నివసించడానికి యోగ్యంగా దేవుడు భూమ్యాకాశములను, సమస్త సృష్టిని కలుగజేసి దానిని మనిషికి అప్పగించి, ఈ భూమిని, అందున్న సమస్తమును ఏలమని దానిపై అధికారం అనుగ్రహించాడు. ఇదంతా మనిషి దేవునికి వ్యతిరేకంగా పాపము చేయకముందు జరిగినది. కానీ, మనిషి దేవుడు తనని ఎంతగా ప్రేమిస్తున్నాడో, కేవలం తన కోసమే ఈ సృష్టి మొత్తాన్ని చేశాడని అర్ధం చేసుకోకుండా, కృతజ్ఞత కలిగి యుండకుండా దేవుని ఆజ్ఞని ధిక్కరించాడు. 'పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము (1యోహాను 3:4). మనిషి పాపము చేసి, దేవుడు తనకు అనుగ్రహించిన ఆధిక్యతలన్నీ కోల్పోయాడు. 'పాపము వలన వచ్చు జీతము మరణము' (రోమా 6:23) కనుక మరణాన్ని కూడా కొని తెచ్చుకున్నాడు. కారణం దేవుడు తనను ఎంతగా ప్రేమిస్తున్నాడో ఆలోచించక, అర్ధం చేసుకోలేక పోవడమే. మనము కూడా అంతే దేవుడు మనల్ని ఎంతగా ప్రేమిస్తున్నాడో ఒక్క క్షణం కూడా ఆలోచించము. దేవుడు మనిషిని ప్రేమించి తాను చేసిన సృష్టి మీద అధికారం ఇస్తే, మనిషి ఆ ప్రేమను కాదని సృష్టినే పూజిస్తున్నాడు. 'నేను మనిషిని ఇంతగా ప్రేమిస్తున్నాను కదా మనిషి నన్ను ప్రేమిస్తు న్నాడాలేదా' అని తెలుసుకోడానికి దేవుడు చిన్న పరీక్ష పెట్టాడు. తినడానికి ఎన్నో పండ్లు ఇచ్చి, ఒకే ఒక్క పండు తినవద్దన్నాడు. అయితే మనిషి దేవుని ఆజ్ఞను పాటించలేదు. ఆజ్ఞ అతిక్రమమే పాపము. కాబట్టి, ఎవరైతే దేవునికి లోబడి ఉంటారో వారికి మాత్రమే దేవుడు సృజించిన సమస్తముపై అధికారముంటుంది. దేవుడు ప్రతి మనిషికి వారి జీవిత కాలానికి అవసరమైనవి. అన్నీ సిద్ధం చేసే వుంచాడు. అయితే దేవున్ని ప్రేమించే వారు మాత్రమే వాటిని కనుగొనగలరు. సృష్టిలోని ప్రతి మేలు వారి కోసమే జరుగుతుంది. దేవుడు తమని ఎంతగా ప్రేమిస్తున్నాడో అర్ధం చేసుకోని, ఆలోచించని వారు తమ మంచిచెడ్డలు తామే చూసుకుంటూ అనేక కష్టనష్టాలకు గురౌతుంటారు. ఆహారం, వస్త్రాలు, గృహము, ఆస్తిపాస్తులు సంపాదించుకోడానికి జీవితంలోని ప్రతిక్షణాన్ని వినియోగిస్తారు. దేవుడు ఈ సృష్టిలోని ప్రతిదీ మనిషికి ఉచితంగా ఇచ్చిన వాటిని సంపాదించుకో డానికి మనిషి పడే పాట్లుకి కారణం వారు దేవున్ని గుర్తించక పోవడమే. దేవున్ని ప్రేమించే వారికోసం ఆయన సమస్తము సిద్ధం చేసి ఉంచుతాడు 'దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయానికి గోచరము కాలేదు' (1కొరింథీ. 2:9). దేవున్ని ఎరుగని వారు దేవుడు తమ కోసం సిద్ధపరచిన వాటిని పొందలేరు. అందువల్ల దేవుడు వారికిచ్చిన సుఖ సంతోషాలకు దూరమౌతారు. ఇదంతా మనిషి దేవున్ని నమ్మకపోవడం వల్ల కలిగే అనర్ధం. దీనంతటికి మనిషి తానే బాధ్యత వహించాలి. దేవున్ని ఏ మాత్రం నిందించటానికి వీలు లేదు. దేవున్ని ప్రేమించే వారు మాత్రం సమస్తము పొందుకుంటారు. ఈ సృష్టిలోని సమస్తము వారి కోసమే. ఏం జరిగినా వారి మేలు కోసమే. దేవుడు నీకోసం సిద్ధపరచినవి నీవు పొందుకోవాలంటే నీవు దేవున్ని ప్రేమించాలి. అందుకు నీవు సిద్ధమేనా?

–ఇట్లు డా॥ సుష్మ ప్రశాంత్, నెల్లూరు



**పాఠకులకు,**

**చందాదారులకు**

**నూతన సంవత్సర శుభాకాంక్షలు!!**

**– ఎడిటర్ మరియు సిబ్బంది**

# ఇంతేగదా దేవుడు అడిగేది

ఎవరైనా దేవున్ని గొంతెమ్మ కోరికలు కోరటం మనకు తెలుసు. మనుష్యులు దేవునికి ఎందుకు ప్రార్ధన చేస్తారు? ఏమని ప్రార్ధన చేస్తారు? ప్రార్ధన మొదలు పెట్టిన దగ్గర్నుండి ముగించే వరకు అన్నీ అడగటమే. అసలు ప్రార్ధన అంటే అడగటమే అనుకుంటారు చాలామంది. అదీకాక బైబిల్లోనే ఉంది కదా 'అడుగుడి మీకు ఇవ్వబడును' అని వాదిస్తారు. ఒక పాస్టరు దేవున్ని 100 కోట్ల రూపాయలు ఇవ్వమని ప్రార్ధన చేస్తాడు. ఇంకో దైవజనుడు మినిస్ట్రీని గొప్పగా ఆశీర్వదించమని అడుగుతాడు. ఒక సువార్తికుడు సేవకు ఒక కారు ఇమ్మని అడుగుతాడు. ఇలా నిద్రలేచిన దగ్గర్నుండి, మళ్ళీ పడుకోబోయే వరకు దేవుని నుండి ఆశిస్తూనే ఉంటారు. దేవుడున్నదే మనుష్యుల అవసరాలు తీరుస్తూ, వారికి ఎలాంటి ఆపద రాకుండా కాపాడటానికే అని చాలా బలంగా నమ్ముతారు. మనుష్యులు దేవుని తలుచుకొనేదే వారి అవసరాలు తీర్చుకోడానికి. అసలు మనం దేవున్ని ఏమి అడగొచ్చో, ఏమి అడగకూడదో మనకు తెలియదు. మనం దేవున్ని ఏమి అడిగినా అది మన కోసమే స్వార్ధంతో అడుగుతాము. నాకు అది దయచేయయ్యా, ఇది దయచేయయ్యా అని మన సుఖం, మన సంతోషం కోసమే అడుగుతాము. అడుగుడి మీకు ఇవ్వబడును అన్న వాక్యాన్ని ఆధారం చేసుకుని ఏదంటే అది అడుగుతాము. అందుకే దేవుడు మనకు ఇవ్వడం లేదు. *'మీరడిగినను మీ భోగముల నిమిత్తము విని యోగించుటకై దురుద్దేశముతో అడుగుదురు గనుక మీకేమియు దొరుకుటలేదు' (యాకోబు 4:3).* ఇశ్రాయేలీయులు రాజు కావాలని, సొలొమోను జ్ఞానము కావాలని దేవున్ని అడిగి, పొందిన దాని వలన వారు ఏం ప్రయోజనం పొందలేదు. అసలు మనం అడగక మునుపే మన అక్కరలను ఎరిగిన దేవున్ని ఏమి అడగాలి? ఇదంతా మానవులుగా మనకుండే కోరికల ప్రభావమే. ఎంతసేపటికి మనం దేవున్ని అడగటమే తప్ప దేవుడు మనుష్యుల నుండి ఏమి ఆశిస్తున్నాడో అన్నదాని గురించి మాత్రం ఆలోచించరు. దేవుడు ఇస్తాడే తప్ప మనిషి నుండి ఏమీ ఆశించడు అని అనుకుంటారు. అయితే దేవుడు కూడా అడుగుతున్నాడు. మనుష్యుల నుండి ఆయన ఏమి కోరుకుంటున్నాడు. మనుష్యుల నుండి ఆయన కోరే దాని వలన ఆయన ఏమి లబ్ది పొందుతాడు? దేవుడు మనుష్యులను కోరే దాని వలన మనుష్యులకే మేలు కలుగుతుంది. న్యాయముగా నడుకోమని, కనికరము, దీనమనస్సు కలిగి ఉండమని కోరుతున్నాడు. వీటి వలన మనుష్యుల మధ్య సఖ్యత కలిగి ఒకరినొకరు ప్రేమించుకోవాలన్న ఉద్దేశ్యమే. *'నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను' (లేవీయ. 19:18).* ఇదే దేవుడు మన నుండి కోరుకొనేది. *'ధర్మశాస్త్ర మంతయు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము అను ఒక్కమాటలో సంపూర్ణమైయున్నది' (గలతీ. 5:14).* నీ పొరుగు వానిని ప్రేమించడమే ధర్మశాస్త్రమును నెరవేర్చడమని దేవుడు చెప్తుంటే, అది చేయకుండా ఏ ముఖం పెట్టుకొని దేవుని దగ్గరకు వెళ్ళి మన గొంతెమ్మ కోరికలు తీర్చమని అడుగుతాము? మన ప్రవర్తనతో సంబంధం లేకుండా, అంటే మనం ఎలాంటి చెత్త జీవితం జీవిస్తున్నప్పటికీ, దేవున్ని అడిగేటప్పుడు ఏమాత్రం సిగ్గపడకుండా అడిగే స్తుంటాము. దేవుడు మనల్ని అడిగే దానిని గురించి ఆలోచించకుండా, ఆచరించకుండా మనం అడిగే వాటిని ఎలాంటి షరతులు లేకుండా దేవుడు ఇవ్వాలని కోరుకోవడం అక్రమము. మనం దేవుడు మనల్ని అడిగిన దాని ప్రకారం నడుచుకుంటే, మనం అడగకుండానే దేవుడు మనకు అన్నీ దయచేస్తాడు. కాబట్టి దేవుడు మనల్ని అడిగినట్లుగా న్యాయముగా నడుచుకుంటూ కనికరము, దీనమనస్సు కలిగి ఉందాము.

ఈ నూతన సంవత్సరము నుండి దేవునికి ఇష్టముగా నడుచుకుంటూ దేవుడు మన నుండి ఆశిస్తున్న దానిని నెరవేర్చునట్లు నిర్ణయము తీసుకుందాము. అందుకు నీవు సిద్ధమా? దేవుడు నిన్ను ఆశీర్వదించును గాక!

# నూతన హృదయము

హన్నాకృప పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

గుండె మార్పిడి గురించి మనం విని ఉంటాము. ఎవరికైనా గుండె జబ్బు ఉంటే వైద్యులు ఆ పాడైపోయిన గుండె స్థానంలో వేరొక మంచి గుండె అమరుస్తారు. గుండె మార్పిడి అనేది బలవంతముగా కాకుండా ఆ వ్యక్తి యొక్క అనుమతితోనే చేస్తారు. అందుకు చాలా డబ్బు కూడా ఖర్చు అవుతుంది. అలాగే మన హృదయము పాడైపోయి ఉంటే ఆ పాడైపోయిన హృదయముకు బదులుగా దేవుడు మంచి హృదయం దయచేస్తాడు. అయితే అందుకు మనం సిద్ధంగా ఉండాలి. నూతన హృదయం పొందటానికి మనం సిద్ధంగా లేకపోతే అది మనకు అనుగ్రహింపబడదు. బలవంతంగానో, దానిని పొందటానికి ఇష్టం లేకపోతేనో దేవుడు ఎవరికీ నూతన హృదయ, ఇవ్వడు. 'హృదయము అన్నిటికంటే మోసకరమైనది అది ఘోరమైన వ్యాధి కలది' (యిర్మీయా 17:9). మన హృదయంలో మనకి మనం చాలా నిజాయితిగా ఉన్నట్లు అనుకుంటాము. అలా అనుకోవడమే పెద్ద మోసం. అది మనం గ్రహించలేము. మనకి ఏవైనా జబ్బులు ఉన్నాయో లేదో స్కానింగ్ చేయడం ద్వారా ఎలా బయటపడతాయో, అలాగే మన హృదయంలో ఎలాంటి పాపాలు ఉన్నాయో బైబిలు అనే స్కానింగ్ ద్వారా తెలుసుకోవచ్చు. మనం బైబిల్ చదవకపోవడం వలన మనలో ఉన్న పాపాల పుట్ట మనకు కనబడదు. నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డది' (ఆది. 6:5) అని దేవుడే స్వయంగా చెప్పాడు. అలాంటప్పుడు మనకి మనం నీతి మంతులమని మనమే తీర్పు తీర్చుకుంటే అంతకంటే మోసం ఇంకోటి ఉండదు. దేవుడు చెప్పినట్లు మన హృదయం యొక్క తలంపులలోని ఊహ అంతా ఎప్పుడూ చెడ్డదిగా ఉంటే మనం పరలోకరాజ్యానికి వెళ్ళక పోగా, ఈ లోకంలో కూడా అనేక రకాలైన బంధకాలలో చిక్కి ఎప్పటికీ నెమ్మదిగా ఉండలేము. ఈ లోకంలో ఉన్న చెడు మనుష్యులకు చాలా కీడు చేస్తుంది. మనం పుట్టిన తర్వాత మనకు ఊహ తెలిసేటప్పటికే మన చుట్టూ చెడు ఉంటుంది. చెడు నుండి ఎక్కడికైనా పారిపోవాలంటే కుదరదు. ఎందుకంటే, భూలోకం మొత్తం చెడుతనముతో నిండి ఉంది. దేవుడు మనిషిని సృజించినప్పుడే దేవుడు మనిషి ఎదురుగా మంచిని చెడుని ఉంచాడు. చెడు చేయకుండా దూరంగా ఉండాలన్నదే దేవుడు మనుష్యుల నుండి కోరుకొనేది. మనకి ఇష్టం ఉన్నా లేకపోయిన చెడు మనకు కనబడుతుంది, వినబడుతుంది. చెడు చూడకుండా కళ్ళు మూసుకోవచ్చు, చెడు వినకుండా చెవులు మూసుకోవచ్చు. కానీ, మన తలంపులలోని చెడును తీసువేసుకోలేము. ఇంట్లో ఉన్నా, ఇంట్లో నుండి బయటకు వచ్చినా మనకు చెడు కనబడుతుంది. నిత్యము చెడు చూస్తూ, వింటూ దానికి దూరంగా ఉండాలంటే మనిషికి అది పెద్ద సవాలు లాంటిదే. సముద్రపు నీరు ఉప్పగా ఉన్నప్పటికీ, చేపలు ఉప్పగా ఉండకుండా ఆ ఉప్పు స్వభావాన్ని వాటికి అంటించు కోకుండా ఎలా ఉంటాయో అలాగే పాపముతో నిండి ఉన్న ఈ లోకములో పాపము తనకు అంటకుండా చూసుకోవాలి. అలా ఉండాలంటే మనిషి దేవుని సహాయం తీసుకోవాలి. ప్రతి నూతన సంవత్సరము రోజున చెడు స్వభావాన్ని మార్చుకోవాలని మనం నిర్ణయం తీసుకుంటాము. కాని, మన చుట్టూ ఉండే చెడు మన నిర్ణయాన్ని కొనసాగనివ్వదు. ఒకవేళ నీవు పాపమునకు దూరంగా ఉండాలంటే ఈ నూతన సంవత్సరంలో దేవుడు మన యొక్క చెడు తలంపులతో కూడిన హృదయము తీసివేసి మంచి తలంపులతో కూడిన నూతన హృదయము దయచేయునట్లు దేవున్ని వేడుకుందాము.

ఎప్పటిలా కాకుండా ఈ నూతన సంవత్సరమున నూతన హృదయము పొందటానికి నీవు సిద్ధంగా ఉంటే నేడే దేవుని వేడుకో. ఈ నూతన సంవత్సరములో దేవుడు మిమ్ములను, మీ కుటుంబమును దీవించును గాక!

స్త్రీల విభాగం

# జ్ఞానవంతురాలు

"జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టును, మూఢురాలు తన చేతులతో తన యిల్లు ఊడబెరుకును" సామె. 14:1.

జ్ఞానవంతురాలిగా రాహాబును గురించి తెలుసు కుందాము. రాహాబు అనగా 'విశాలత'. ఆమె పేరుకు తగిన విధంగానే ఆమె చాలా విశాల హృదయం కలిగినది. రాహాబు యెరికో పట్టణస్తురాలు. వృత్తిరీత్య వేశ్య. వేశ్య వృత్తి అన్నా, అలాంటి వృత్తిలో ఉన్నవాళ్ళన్నా అందరూ చాలా అసహ్యించు కుంటారు. ఇలాంటి వృత్తిలో ఉన్న రాహాబు ఏ విధంగా జ్ఞానవంతురాలై తన ఇల్లు కట్టుకున్నదో తెలుసుకుందాం.

ఒకనాడు రాహాబునొద్దకు ఇశ్రాయేలీయులైన ఇద్దరు వేగులవారు వచ్చారు. ఇశ్రాయేలు గూఢచారులు రాత్రివేళ యెరికో పట్టణంలో ప్రవేశించారనే వార్త రాజు చెవినబడిన వెంటనే రాజు భటులను రాహాబునొద్దకు పంపగా, వారు రాహాబుతో 'నీ యొద్దకు వచ్చి, నీ ఇంట చేరిన ఆ మనుష్యులను వెలుపలకు తీసుకొని రమ్ము, వారు ఈ దేశమంతటిని వేగు చూచుటకై వచ్చిరని' అన్నారు. అందుకు రాహాబు మనుష్యులు నా యొద్దకు వచ్చిన మాట నిజమే, వారెక్కడ నుండి వచ్చిరో, నేనెరుగను, మీరు వారిని శీఘ్రంగా తిరిమితిరా పట్టుకొందురు' అని చెప్పి వారిని పంపి, తన మిద్దె మీదికి వేగుల వారిని ఎక్కించి దాని మీద రాశివేసి యున్న జనుపకట్టెలో వారిని దాచిపెట్టెను. యెరికో పట్టణస్తురాలైన రాహాబు తమకు శత్రువులైన ఇశ్రాయేలీ యుల వేగుల వారిని దాచిపెట్టి దేశద్రోహానికి తలపడుటకు కారణం ఏమిటో పరిశీలిద్దాము.

ఆ వేగులవారు పండుకొనక ముందు ఆమె వారున్న మిద్దెమీదికెక్కి వారితో ఇట్లనెను 'యెహోవా ఈ దేశమును మీకిచ్చుచున్నాడనియు, మీ వలన మాకు భయము పుట్టు ననియు, మీ భయము వలన ఈ దేశ నివాసులందరికీ ధైర్యము చెడుననియు నేనెరుగుదును. మీరు ఐగుప్తు దేశంలో నుండి వచ్చునప్పుడు మీ యెదుట యెహోవా సముద్రపు నీరును ఏలాగు ఆరిపోచేసెనో, యొర్దాను తీరమునయున్న అమోరీయుల రాజులైన సీహోనును, ఓగును మీరేమి చేసితిరో మేము వినినప్పుడు మా గుండెలు కరిగిపోయెను. మీ దేవుడైన యెహోవా పైన ఆకాశమందును క్రింద భూమి యందును దేవుడే. మీ యెదుట ఎట్టి మనుష్యునకైనను ధైర్యమే మాత్రము ఉండదు' అనెను.

రాహాబు ఈ విధంగా యెహోవా గురించి సాక్ష్యము పలుకుటను గమనించినట్లైతే, ఆమె నిజమైన దేవుని గుర్తించిన జ్ఞానవంతురాలని అర్థమవుతుంది. "*యెహోవా యందు భయభక్తులు కలిగియుండుటే జ్ఞానమునకు మూలము*" కీర్తనలు 111:10

అంతేకాదు తనతోపాటు, తన ఇంటివారిని రక్షించు కొనినది. వేగుల వారిని తప్పించక ముందు తనను తన ఇంటివారిని చంపకుండునట్లు యెహోవా తోడని వేగుల వారిచే ప్రమాణం చేయించుకుంది. వేగుల వారు కూడా రాహాబుతో "మేము ఈ దేశమునకు వచ్చువారము గనుక నీవు మా చేత చేయించిన ఈ ప్రమాణము విషయమై మేము నిర్దోషులమగునట్లు నీవు మమ్మును దించిన ఈ కిటికీకి ఎఱ్ఱని దారము కట్టి నీ తండ్రిని, నీ తల్లిని, నీ అన్నదమ్ము లను, నీ తండ్రి యింటి వారినందరినీ నీ యింట చేర్చు కొనుము' అనిరి.

యెరికో పట్టణమును కాల్చివేయు సమయం వచ్చినప్పుడు వేగుల వారు రాహాబును ఆమె ఇంటివారిని తీసుకొనివచ్చి ఇశ్రాయేలీయుల పాళెము వెలుపట వారిని నివశింపచేసిరి. యెరికో పట్టణమును దానిలోని సమస్తమును అగ్నిచే కాల్చివేసిరి. యెరికో పట్టణస్తురాలైన రాహాబు మాత్రము సురక్షితంగా వెలుపలకు వచ్చినది. హెబ్రీ. 11:31లో 'విశ్వాస మునుబట్టి రాహాబను వేశ్య వేగుల వారిని సమాధానంగా చేర్చుకొని నందున అవిధేయులతో పాటు నశింపకపోయెను' అని వ్రాయబడెను. రాహాబు మేలు పొందిన తరువాత దేవుని

మరచిపోలేదు. తన జీవితాన్ని పాపమార్గము నుండి మరల్చుకొని జీవమార్గంలో నడిచి కుటుంబాన్ని పొందు కుంది. అదే ఆమె సాక్ష్యము. మంచి సాక్ష్యము కలిగి యుండుట ఎంతో కోరదగినది.

రాహాబు తన వృత్తిని విడిచిపెట్టినది. ఇశ్రాయేలీయుడైన శల్మాను అనే వ్యక్తిని వివాహమాడి సంతాన ప్రాప్తి పొందినది. రూతును వివాహమాడిన బోయజు ఈమె కుమారుడే. రాహాబు జీవితం చీకటిలో నుండి వెలుగులోనికి వచ్చినది. దేవుని ఆశీర్వాదాలను పొందింది. అన్యురాలై వేశ్య వృత్తిలో ఉన్నప్పటికి నిజదేవునిని గుర్తెరిగింది. క్రియలలో తన విశ్వాసాన్ని కనపరచి విశ్వాస వీరుల పట్టికలో స్థానాన్ని సంపాదించిన రాహాబు జీవితం ఆదర్శప్రాయం.

కనుక ప్రియ సహోదరిలారా, క్రియలతో కూడి విశ్వాసాన్ని కనపరచుటలోను, దేవునికి అనుగుణమైన నూతన స్వభావమును పొందు నిమిత్తం పాత రోత జీవిత మును విడిచిపెట్టి తన ఇంటిని కట్టుకొనిన జ్ఞానవంతు రాలైన రాహాబువలె మనము సరియైన క్రియలతో కూడిన, వాక్యానుసారమైన విశ్వాసం కలిగియుండుటకు, మనుష్యుల ముందరకాక దేవుని ముందు సాక్ష్యము కలిగియుండుటకు, స్థిరమైన పునాదియైన యేసయ్య మీద మన ఇల్లు కట్టుకొను జ్ఞానవంతురాలమగుటకు ప్రయాసపడుదాం! ఈ నూతన సంవత్సరంలో అట్టి కృప దేవుడు మనందరికి దయచేయును గాక! "యెహోవాయందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడబడును, చేసిన పనిని బట్టి అట్టిదానికి ప్రతిఫల మియ్యదగును. గవునుల యొద్ద ఆమె పనులు ఆమెను కొనియాడును" సామెతలు 31:30,31.

**బైబిల్ క్విజ్-12 జవాబులు పంపినవారు :**

1. ఆనీమేరి, హైదరాబాద్, 2. క్రిస్టియానమ్మ-నందికొట్కూరు, 3. స్వప్నిక-మార్కాపురం, 4. దొర్కా-రాజమండ్రి, 5. వి.రత్నమ్మ-హైదరాబాద్, 6. సురేష్-రాయచోటి 7. సుభద్ర-విజయవాడ, 8. సునీత-గుంటూరు

## చందాదారుల వివరములు

| | | |
|---|---|---|
| డా॥ బి. ప్రజ్వలిత్ రూబేన్, హన్మకొండ | (12-10-24) | 5000 |
| రెవ.డా॥ వి. విజయకుమార్, బొబ్బిలి | (15-01-24) | 5000 |
| మేరిసలోమి, సిరివెళ్ళ, కర్నూలుజిల్లా | (29-11-22) | 5000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (21-06-24) | 5000 |
| డా॥ క్రిస్టియన్ సిరప్ప, అనంతపూర్ | (06-07-24) | 3000 |
| యు. అనిత, సిరివెళ్ళ | (06-12-24) | 3000 |
| వై. సంధ్యారాణి, ఒంగోలు | (12-08-23) | 2000 |
| పి.వి.కెరోలిన్, గుంటూరు | (11-12-24) | 2000 |
| డా॥ సిహెచ్‌కె. సుష్మప్రశాంత్, నెల్లూరు | (22-01-24) | 1500 |
| జయ, గుంటూరు | (6-3-24) | 1500 |
| గంధం డేవిడ్ నీలకాంత్ (నెల్లూరు) | | 1000 |
| జి.మాణిక్యమ్మ అనంతపురం | (25-3-24) | 1000 |
| కె. రజిని, నరసరావుపేట | | 1000 |
| శ్రీమతి రూతు హోసన్న, కావలి | (09-11-24) | 1000 |
| రత్నకుమారి, మచిలీపట్నం | (10-9-24) | 700 |
| వి. కస్తూరి, భీమవరం | | 500 |
| బి. పరంజ్యోతి, హైదరాబాద్ | (11-12-23) | 500 |
| శాంతాగ్రేస్, మచిలీపట్నం | (6-1-23) | 500 |
| పి.వి.రెడ్డి, ఒంగోలు | | 500 |
| బి. నెహెమ్యా, చిన్నగంజాం | (24-11-23) | 500 |
| కె. నైటింగేల్, నెల్లూరు | (11-11-23) | 500 |
| మారనాత బైబిల్ సెమినరీ, విజయవాడ | (24-11-23) | 500 |
| డి. శ్యామ్‌సిన్హా, బాపట్ల | (13-12-23) | 500 |
| ఆర్. దేవికుమారి, పర్చూరు | (20-5-24) | 500 |
| యం. విల్సన్, నెల్లూరు | (14-09-24) | 500 |
| జి. జార్జిథామస్, దుగ్గిరాల | (14-02-24) | 500 |
| కె. ఆదిలక్ష్మి, డిస్ట్రిక్ట్ లైబ్రరి, ఒంగోలు | (24-09-24) | 500 |
| కె. కమల్, మంచిర్యాల, తెలంగాణ | (14-10-24) | 500 |
| కె. ఐజక్‌సుకుమార్, ఒంగోలు | (14-8-24) | 500 |
| బి. జయరావు, బుచ్చిరెడ్డిపాలెం | (6-11-24) | 500 |
| యస్. గోపి, పార్వతీపురం | (17-12-24) | 350 |
| జి. కళావతి, ఒంగోలు | | 350 |
| కె. కల్పన, గోవా | | 350 |
| జి. వెంకటేశ్వర్లు, కొత్తపల్లి | | 350 |
| సి.హెచ్.స్వయంప్రభ, చిలకలూరిపేట | (18-3-24) | 350 |
| కె. రాజేష్, రాజమండ్రి | | 350 |
| శ్రీమతి సరోజిని | | 350 |
| టి. క్రిస్టియానమ్మ, నందికొట్కూరు | (12-9-24) | 350 |
| టి.యం. భగవాన్‌దాస్, కదిరి | (7-3-24) | 350 |
| కె. విజయకుమార్, ఒంగోలు | (1-3-24) | 350 |
| జె. రాజేష్, ఒంగోలు | (6-7-24) | 350 |
| కె. ఉదయకుమారి, కాకుమాను | (2-8-24) | 350 |
| కె. రాబర్ట్ ప్రభాకర్, ఉదయగిరి | (3-10-24) | 350 |
| వై. జోసఫ్, భీమవరం | (4-10-24) | 350 |
| జి. క్యాథరిన్, ఒంగోలు | (8-10-24) | 350 |
| వి. రత్నమ్మ, హైదరాబాద్ | (17-10-24) | 350 |
| కె. రాయప్ప, పెదవడ్లమూడి | (5-8-23) | 350 |
| బి. రవికుమార్, హైదరాబాద్ | 20-11-24 | 350 |
| పి. దేవదానం, గుంటూరు | (24-2-24) | 300 |
| పి. యేసుబాబు లోకేష్, చింతలపూడి | (17-1-24) | 200 |

# ఆదాము - హవ్వ



దేవుడు ఆదాము హవ్వలను సృజించి వారిని ఏదెను తోటలో ఉంచాడు.



దేవుడు ఆదాముతో తోటలోని అన్ని పండ్లు తినవచ్చు కానీ మంచి చెడ్డల తెలివినిచ్చు చెట్టు ఫలాలు తినవద్దని ఆజ్ఞాపించాడు



సర్పము ఆదాము హవ్వలను మోసపుచ్చి వారిని దేవునికి వ్యతిరేకంగా ప్రవర్తింపచేయాలని ఆలోచించసాగింది.



హవ్వ మంచి చెడ్డల తెలివినిచ్చే చెట్టు ఫలాలను చూచి వాటి వైపు ఆకర్షింపబడసాగింది.



పాము హవ్వతో ఈ చెట్టు ఫలాలు తింటే మీరు దేవతల్లా మారిపోతారు అన్నది



పాము మాటలు నమ్మి మోసపోయిన హవ్వ ఆ ఫలాలు కొన్ని తిని కొన్ని తన భర్తయైన ఆదాముకు ఇచ్చింది.



ఆదాము హవ్వలు దేవుని స్వరం విని భయపడి చెట్ల చాటున దాక్కున్నారు




దేవుడు ఆదాము హవ్వలను శపించి ఏదెను నుండి బయటకు పంపివేశాడు

ఆదాము హవ్వలు దేవుని మాటకు లోబడక శాపాన్ని పొందుకున్నారు. మాట వినుట అన్నింటికంటే శ్రేష్ఠమైనదని పరిశుద్ధ గ్రంథం సెలవిస్తుంది.

**పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును. ఆజ్ఞాతిక్రమమే పాపము. 1యోహాను 3:4**

రంగులు దిద్దడంతో పాటు ఈ చిత్రం ద్వారా దేవుడు చెప్పే విషయాన్ని కనిపెట్టి క్రింద వ్రాయండి



# బైబిల్ పద వినోదం - 01

## సృష్టి క్రమము

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| జ | క | వె | లు | గు | త | ప | మం | పి | రీ | చీ | యూ | వు | త | ప |
| ల | పొ | ప | పో | తి | హ | వీ | లా | టి | బి | క | ప్ర | యు | గీ | గ |
| ము | ల | వి | శ్రాం | ని | సూ | చ | న | లు | తీ | టి | టీ | వా | హో | లు |
| లు | ము | వి | రా | త్రి | క | సృ | ష్టి | క్ర | మ | ము | సు | వ | ను | అ |
| అ | ల | వి | శా | ల | ము | ఊ | ఈ | వి | త్త | న | ము | జీ | ఆ | ఇ |
| నే | జం | తు | వు | లు | స | హి | ద్దె | కె | లు | ల | లు | ము | త్స్య | మ |
| భూ | మ | ఏ | దె | ను | చ | న | రు | డు | పీ | జీ | గా | ఢ | ని | ద్ర |
| ఆ | మి | ట | స | ల | దే | వు | డు | చి | షో | వా | డు | షు | రు | పు |
| ఔ | జ్ఞ | న | క్ష | త్ర | ము | లు | ని | శ్రీ | ను | త్మ | జ్యో | మ | జీ | ది |
| కా | ల | ము | లు | అ | ఆ | సృ | జిం | చు | ట | జ | తు | ద | వ | న |
| డ | ము | తా | పు | రు | గు | లు | లీ | ప | క్షు | లు | లు | ప | వృ | ము |
| బ | శ | య | సే | తి | లు | ది | లు | డా | మ | జీ | తీ | శు | క్ష | ర |
| హ | కా | ర | న | ద్య | ష | న | ము | ఐ | యె | హో | వా | వు | ము | కా |
| గ | ఆ | పో | లి | క | ము | ము | ల | ఆ | వి | రి | ఝ | లు | న | రా |
| డ్డి | ర | చె | ట్లు | బీ | చె | టు | ఫ | స్వ | రూ | ప | ము | వా | అ | ని |

**ఈ క్రింది పదాలను ప్రక్కనున్న అక్షరాలలో వెదకండి. పదాలు అడ్డంగా, నిలువుగా, క్రాస్‌గా ఉండవచ్చు, కానీ పదాలు ఒకదాని మీదగా ఇంకొకటి గుర్తించకూడదు. పైన గుర్తించిన క్రింది పదమును ( 4 ) టిక్ పెట్టండి**

| | | | | |
|---|---|---|---|---|
| దేవుడు 4 | నిరాకారము | చీకటి | జలములు | వెలుగు |
| పగలు | విశాలము | ఆకాశము | భూమి | గడ్డి |
| విత్తనము | చెట్లు | ఫలములు 4 | జ్యోతులు | సూచనలు |
| కాలములు | పకక్షులు | మత్స్యములు | జంతువులు | పశువులు |
| పురుగులు | స్వరూపము | పోలిక | నరుడు | పురుషుడు |
| యెహోవా | నక్షత్రములు | విశ్రాంతి | సృజించుట | సృష్టిక్రమము |
| వాన | జీవవాయువు | పొలము | సేద్యము | మంటి |
| జీవాత్మ | ఏదెను | నది | రాత్రి | జీవవృక్షము |
| నేల | పీషోను | గీహోను | హిద్దెకెలు | యూప్రటీసు |
| హవీలా | ఆజ్ఞ 4 | దినము | గాఢనిద్ర | ఆవిరి |

**'బైబిలు పద వినోదము-01'** పూర్తి చేసిన తర్వాత ఈ పేజీని ఫోటో తీసి 9440217726 నంబరుకి వాట్సాప్ ద్వారా పంపగలరు లేదా ఈ పేజీని జెరాక్స్ తీసి మా అడ్రసుకు పంపగలరు.